


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 30, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





## స్థానిక ఎన్నికలకు మోగిన..

# నగారా

**షెడ్యూల్ ప్రకటించిన ఎస్ ఈసీ రాణికుముదిని**

**రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ**

**3 విడతల్లో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ**

**అక్టోబర్ 17న సర్పంచ్ ఎన్నికలకు తొలి విడత నోటిఫికేషన్**




2 లో..


**హన్మకొండ బ్యూరో, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణికుముదిని వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు.

పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు

## కోడ్.. కూసింది

**తనిఖీలు షురూ...**

**మీ వద్ద అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్..!**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర ప్రారంభమైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేశారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో మొత్తం ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మెత్తం ఐదు దశల్లో


2లో..




# సద్దుల.. సంబురం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదుపరి బతుకమ్మల నిమజ్జనం కొరకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువ జన సంఘాల నాయకులు, చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్లను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


వివరాలు లోపలి పేజీల్లో..




# డేంజర్ బెల్..!

**13.100 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తున్న నీరు**

**ఎస్సారెస్పీ నుండి నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల**

**అపర కర్మ మండపంలోకి వరద నీరు**

**మేడిగడ్డ వద్ద 85 గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల**

**మొదటి ప్రమాద హెచ్చరిక జారిచేసిన అధికారులు**

**మహదేవపూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపం దాలుస్తూ ప్రవహిస్తుంది. కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీనికి తోడు ఎస్సారెస్పీ నుండి నాలుగు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు అధికారులు వదులుతున్నారు. కాళేశ్వరం వద్ద 13.100మీటర్ల ఎత్తులో వరద ప్రవాహం


2 లో..




# కోడ్.. కూసింది

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంపీటీసీ, జెడ్పీడీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది.ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. సోమవారం నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు.

ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు.

తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**సరైన పత్రాలు ఉంటేనే అనుమతి..**

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు.

**అధికారులకు చూపించాల్సిన ఆధారాలు:**

బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు, ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు,వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాలి.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని..**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన ఎన్నికల సంఘం కమిషనర్..**

**హనుమకొండ బ్యూరో, సెప్టెంబర్ 29: ప్రభాతవార్త**

ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు .సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని!!! రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ..రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో!! ఎంపిటిసి, జడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.!!రెండు విడతలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మూడు విడతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు.బ్యాలెట్ బాక్స్, పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్, సరిపోయేంత మెటీరియల్ అన్నీ సరిగా చూసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతలో జిల్లాలోని ఆరు మండలాల్లో 67 ఎంపీటీసీ స్థానాలకు, రెండో విడతలో మిగతా 6 మండలాల్లో 62 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, ఎన్నికల విధులకు సంబంధించి రెండు దఫాలుగా ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ,డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా పరిషత్ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు మోగిన నగారా

**(మొదటి పేజీ తరువాయి..)**

జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు.

ముఖ్యమైన తేదీలివే..

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు తొలివిడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 15
ఎన్నికల తేదీ అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు నవంబర్ 11

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 19
ఎన్నికల తేదీ అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు నవంబర్ 11

**గ్రామ పంచాయతీ ఎన్నికలు తొలి విడత**

నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు అక్టోబర్ 31

**గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండో విడత**

నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు నవంబర్ 4

**గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడో విడత**

నామినేషన్ల స్వీకరణ అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు నవంబర్ 8

# ముగిసిన అందాల సద్దుల బతుకమ్మ

**బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం**

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోనే అంగరంగ వైభవంగా జరిగే ఎంగిలిపూల అందాల బతుకమ్మ ముగిసింది. సోమవారం రోజున ముల్కనూర్ బతుకమ్మ గద్దె చేరిన మహిళలకు మంత్రి పొన్నం ప్రభాకర్ చరవాణి ద్వారా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీడీవో వీరేశం బతుకమ్మను ముల్కనూర్ గద్దె వద్దకు పలువురు నాయకులతో కలిసి చేరడంతో సద్దుల బతుకమ్మ ప్రారంభమైంది. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బతుకమ్మను బతుకమ్మ గద్దె వరకు చేరి బతుకమ్మ ఆటపాటలతో, సంతోషంగా జరుపుకొని వాయానం ఇచ్చిపుచ్చుకొని మహిళలు బతుకమ్మను నీటిలో నిమర్జనం చేసి వెళ్లి తిరిగారు. ముల్కనూర్ ఎస్సై రాజు , తోపాటు వంగర ఎస్సై దివ్య పలు గ్రామాల్లో సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. బతుకమ్మ గద్దె ప్రాంగణంలో ఆకర్షణ ఏమైనా నిర్మించుకొలిపే విద్యుత్ దీపాలతో, సౌకర్యాలు ఆకర్షణీయంగా ఉండడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. విశ్వనాథ కాలనీ గ్రామంలో కీర్తిశేషులు కస్తూరి ఐలయ్య జ్ఞాపకం బతుకమ్మ పోటీలలో గెలుపొందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ముల్కానూరులో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు మహిళలకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, మండల యాదవ సంఘం నాయకులు ఆదర్ రవి, గ్రామపంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్, మాజీ జెడ్పిటిసి వంగ రవి, మాజీ సర్పంచ్ పడాల గౌతం మాజీ సర్పంచ్ వంగ అరుణ, మాజీ ఎంపిటిసి అప్పని పద్మ బిక్షపతి, మాజీ కోఆప్షన్ సభ్యులు నవాబ్ పాషా, తదితర నాయకులు పాల్గొన్నారు

# డేంజర్ బెల్..!

**(మొదటి పేజీ తరువాయి..)**

కొనసాగుతుంది. మరొక మీటర్ నీటి ప్రవాహం పెరిగితే డేంజర్ బెల్స్ తప్పవని అధికారులు తెలిపారు. భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో నిర్మాణ దశలో ఉన్న అపర కర్మ మండపం, ప్రధాన ఘాట్ వద్ద చిరు వ్యాపారుల గృహాల్లోకి నీరు వచ్చి చేరుతుంది. కాగా ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలను, మత్స్యకారులు, పశువుల కాపరులు గోదావరి వైపు వెల్లకూడదని అధికారులు హెచ్చరికలు జారి చేశారు. మేడిగడ్డ(లక్ష్మీ) బ్యారేజ్ వద్ద 10లక్షల 99వేల 5 వందల క్యూసెక్కుల నీరు చేరడంతో 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. వరద ప్రవాహం రెండు రోజులపాటు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# గంగమ్మ ఒడిలో అలరించిన గౌరీదేవీ

**సంగెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు పురాతనం నుండి కొనసాగుతున్న ప్రతిష్టాత్మకమైనటువంటి పండుగ సద్దుల బతుకమ్మ పర్వదిన సాంప్రదాయం నేటికి ఆడ బిడ్డలకు ఒక మహోన్నతమైన పండుగలా అలరిస్తూ వస్తుంది. తెలంగాణ ప్రాంతంలో ప్రతి సంవత్సరం బాద్రపద మాసంలో బొడ్డెమ్మతో ప్రారంభమై 9 రోజులు ఆట ఆడిన తర్వాత నిమజ్జనం చేసిన అనంతరం పితృ అమావాస్య రోజున అడవిలో పుట్టి పెరిగిన తంగేడు చెట్టును ఎవరు తాకని క్రిమీ కీటకాలు పాకని అంటు మళినాలు పడని అతి స్వచ్ఛమైన తంగేడు పూలమొగ్గలను దీనిని ఎంగిలి పడని పూలు అంటారు. కాని కొందరు తెలంగాణ బతుకమ్మ పూర్తి చరిత్ర తెలియని వారు ఎంగిలి పూల బతుకమ్మ అంటూ అభివర్ణించడం శోచనీయం దీనిని కొందరు బావి కవులు తమ పాటల బానిలోని చరణంలో కూడా ఎంగిలి పూలు అంటూ లిఖించడం బావ్యస్పదమైనదిగా చెప్పవచ్చు ఎంగిలి పూలు అంటే మళినమైన మొగ్గలు విచ్చుకున్న పూలు వాటిని మలినమైన పూలుగా చెప్పవచ్చు ఎంగిలి పూలతో బతుకమ్మ తల్లిని పేర్చి అందులో లక్ష్మీదేవి లాంటి గౌరీదేవిని కూర్చోపెట్టి 9 రోజులు ఆడపడుచులు ఆడుతూ పాడుతూ పూజలు చేస్తుంటారు. ఎంగిలి అనే చరణం ఎంత అపార్ధమవుతుందనే భావం జ్ఞానోదయులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇకనైనా ఎంగిలి అనే అపశబ్ధలంకరణ అనే పదాన్ని వాడుకంలో నుంచి తొలగింప చేయడం శ్రేయస్కరం. ఏదేమైనా ఎంగిలి పడని పూలతో ఈ నెల రాష్ట్రంలో 21న పితృ అమావాస్య రోజున బతుకమ్మను పేరుస్తూ 9 రోజులు ఆటపాటలు ఆడుకుంటూ చివరి 9వ రోజు దూర్గష్టమి రోజున సద్దుల బతుకమ్మ పండుగగా నిర్వహిస్తూ నిమజ్జనం గావిస్తున్న సాంప్రదాయం అందుకు బిన్నంగా ఈ సారి రాష్ట్రంలో సద్దుల బతుకమ్మ ఒడిలో అలరింప చేసిన గౌరీ దేవిని నిమజ్జనం విషయంలో రాష్ట్రంతో పాటు ఆయా జిల్లాల్లోని బ్రాహ్మణ సంఘాలు సద్దుల బతుకమ్మ నిమజ్జన విషయంలో తలోదారి ప్రకటణలు చేయడంతో ఏది నిజమో ఏదబద్దమో కొంత గందరగోళ పరిస్థితిలో తెలంగాణ ఆడబిడ్డలను సంకట స్థితిలో పడవేసింది. తెలుగు పంచాంగ ప్రకారం ఈ నెల 30న దుర్గాష్టమి రోజునే బతుకమ్మ నిమజ్జనం చేయాలనే ఉంది. కాని ఇందుకు తిది నక్షత్రం, యోగం, కరణం, లాంటి నియమాకాలు శాస్త్ర నియామకం కాదని సద్దుల బతుకమ్మ నిమజ్జన విషయంలో సాంప్రదాయమే ముఖ్యం కాబట్టి సోమవారం రోజున నిమజ్జనం జరుపుకోవాలని ఒక బ్రాహ్మణ సంఘం ప్రకటణలో వ్యక్త పరిచారు. ఈ నెల 30న దుర్గాష్టమి రోజునే నిమజ్జనం చేసుకోవాలని మరో బ్రాహ్మణ సంఘం వారి ప్రకటణను వ్యక్త పరిచారు. ఈ రెండు బ్రాహ్మణ సంఘాల సూచనలో కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది. బ్రాహ్మణ సంఘాల యొక్క పంచాంగ ప్రకటణలు పక్కనపెట్టి చివరికి ఆడబిడ్డలు తమ సాంప్రదాయాన్ని తొమ్మిదవ రోజున సాంప్రదాయాన్ని పాటించి చివరికి సోమవారం రోజున నిమజ్జనోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సద్దుల బతుకమ్మ నిమజ్జనోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో గీసుగొండ సంగెం మండల కేంద్రంతో పాటు తీగరాజుపల్లి, ఎలుగూరురంగంపేట, గవిచర్ల, మొండ్రాయి గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక అలకంరణ చేసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. 9వ రోజు బతుకమ్మను వృద్దులు, మహిళలు ఆడపడుచులు బతుకమ్మ ఒడిలో గౌరీ దేవిని అలరింప చేసి ఆటలు ఆడి పాటలు పడాడి చివరి 9వ రోజున గౌరీదేవిని పోయిరావమ్మ గౌరమ్మ అంటూ దేవిభ్యమానంగా దీపాలు వెలిగించి గంగాదేవి అలల ఒడిలోకి అలరింప చేసి తమ ఇళ్లలోకి నిష్క్రమించారు. నిమజ్జనోత్సవాల్లో భాగంగా సంగెం, గీసుగొండ మండలాల్లో ఎలాంటి అపశృతులు, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సంగెం ఏఎస్ఐ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలను సందర్శిస్తూ బందోబస్తు నిర్వహించారు.

## కోడ్ వచ్చే..ముసుగు పడే...!

**బాధ్యతగా ఎన్నికల నియామవలిని పాటించాలి**

**కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ**

**విగ్రహాలకు ముసుగులు తొడిగిన పంచాయతీ సిబ్బంది**

మహాదేవపూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణ వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ ల ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న వెలువడనుండడంతో తెలంగాణ ఎన్నికల కమిషనర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ ఆదేశాల మేరకు సోమవారం నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. కాగా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఉన్నటువంటి చొక్కారావు, కాళేశ్వరం బస్టాండ్ కూడలిలోని దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాలకు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందితో కలిసి ముసుగులు తొడిగారు. ప్రతి ఒక్కరూ వారి వారి బాధ్యతగా ఎన్నికల ప్రవర్తన నియమాలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు.

## బతుకమ్మ సంబరాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే

భూపాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



సద్దుల బతుకమ్మ సందర్భంగా భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని కాశీంపల్లి, జంగేడు, ఆకుదారివాడ(ఫకీర్ గడ్డ), హనుమాన్ నగర్, లక్ష్మీ నగర్, మెయిన్ రోడ్, కారల్ మార్క్స్ కాలనీ, శాంతి నగర్, రెడ్డి కాలనీలల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లలో లంబాడీలకు తీరని అన్యాయం

**-తేజావత్ వాసు నాయక్**

నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



లంబాడీ లు రాజకీయంగా విద్యా ఉద్యోగ వైద్య పరంగా ఎదగాలంటే రిజర్వేషన్లు చాలా అవసరమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. సోమవారం ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ప్రక్రియ జరగలేదు అందువలన గ్రామపంచాయతీలలో తండా పంచాయతీలలో ఎంపీటీసీ జెడ్పిటిసి లలో ఘోరమైన అవమానం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి తప్ప రొటేషన్ పద్ధతిలో చేయడం వలన మాకు అన్యాయం జరిగింది భారత రాజ్యాంగంలో ఐదు ఆరు షెడ్యూల్లో క్లియర్ గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించాడు దాని ప్రకారం రాజకీయాలలో రిజర్వేషన్ ప్రక్రియ గిరిజనులకు విరుద్ధంగా కనపడతా ఉంది అందుకని ఈ రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో నిర్వహించిన జనాభా ప్రాతిపదికన మాత్రమే నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్ డిమాండ్ చేశారు. ఈసారి గిరిజనులు లంబాడీలు అనుకున్న ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు కాకపోవడం రాజకీయంగా బలమైన దెబ్బ తగిలిందని భావిస్తున్నారు అందుకే స్థానిక సంస్థల ఎన్నికలలో లంబాడి రాజకీయ ఆశాభావులు అన్ని స్థానాలలో పోటీ చేయాలని రాజకీయంగా ముందుకు పోవాలని ధైర్యంగా ఎన్నికలలో పాల్గొనాలని లంబాడి సమాజానికి పిలుపునిచ్చారు.



## దత్తాత్రేయ ఆలయంలో సరస్వతి పూజ

**-సరస్వతి దేవి అంకరణలో భక్తులకు దర్శనం**

కాటారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ధన్వాడలో గల దత్తాత్రేయ ఆలయంలో సరస్వతి పూజ కార్యక్రమాన్ని సోమవారం అర్చకులు నిర్వహించారు. శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాత సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వరస్వతి పూజ నిర్వహించిన అర్చకులు పూజ కార్యక్రమంలో గ్రామంలోని పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని సరస్వతి పూజా నిర్వహించారు. భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వచనం పొంది, తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## గణితశాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య మల్లారెడి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా సీనియర్ గణితశాస్త్ర ఆచార్యులు ఆచార్య పి.మల్లారెడ్డిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం రెండు సంవత్సరాల కాలానికి నియమించారు. ఆచార్య పి.మల్లారెడ్డి ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధికారి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య నుంచి బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆచార్య పి.మల్లారెడ్డి 2010-12 కాలంలో మొదటిసారిగా పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు గా సేవలు అందించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య పి.మల్లారెడ్డిని అభినందించారు.

## విద్యాకళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా డాక్టర్ నల్లాని శ్రీనివాస్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ విద్యాకళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా, ఇంచార్జ్ విభాగాధిపతి (దూరవిద్య)గా డాక్టర్ నల్లాని శ్రీనివాస్‌ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒకసంవత్సరం లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు నియామక ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుత ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం నుండి స్వీకరించారు. డాక్టర్ శ్రీనివాస్ నియామకాన్ని బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు గౌరవపూర్వకంగా అభినందించారు.




## రంగ రంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఆకట్టుకున్న మహిళల చిన్నారుల నృత్యాలు**

టేకుమట్ల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రతీక సద్దుల బతుకమ్మ పండుగ అని, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రకృతి ప్రసాదించిన పూల పండుగ తొమ్మిది రోజులు కొలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు టేకుమట్ల మండలంలోని 25 గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు ఘనంగా ఏర్పాటు చేశారు.అంగరంగ వైభవంగా ఎంతో ఘనంగా మండలంలోని అన్ని గ్రామాలలో వేడుకలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు సాగిన పూల పండుగను మహిళలు, చిన్నారులు కోలాట నృత్యాలు చేస్తూ సద్దుల బతుకమ్మ చివరి రోజు సోమవారం ఆటపాటలతో అలరించారు. ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో మహిళలు బతుకమ్మలు పేర్చి, మధ్యలో గౌరమ్మను పూజించారు. సద్దుల బతుకమ్మ ముగింపు సందర్భంగా మహిళలు వారి వారు తీసుకొచ్చిన పిండివంటలను ఒకరికొకరు వాయినం గా ఇచ్చుకుంటూ తీసుకున్నారు. సద్దుల బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాలలో టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు నిర్వహించారు.

## సింగరేణి కార్మికులకు శుభవార్త

భూపాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు బట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, మిగతా మంత్రులు, ఎమ్మెల్యేలు కార్మిక సంఘ నాయకుల సమక్షంలో సింగరేణి సీ అండ్ ఎండి ఆధ్వర్యంలో 34శాతం లాభాల వాటా ప్రకటింపజేయడంలో ప్రముఖ పాత్ర వహించిన ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ పర్మినెంట్ మెంబర్ మరియు స్టాండెజేషన్ కమిటీ చైర్మన్ అయినటువంటి జనప్రసాద్ కృషి ఎంతో ఉందని ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం వెల్లడించారు. ఈ 34శాతం లాభాల వాటాను ఈనెల 29వ తేదీన సింగరేణి కార్మికులకు వారి వారి బ్యాంక్ అకౌంట్ లలో జమ చేయబడుతుందని దీనికోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రసాద్ ఎంతో అభినందనీయులు, అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా యధావిధిగా బోనస్ కొనసాగింపు విషయంలో కూడా ప్రముఖ పాత్ర వహించారు. మరియు మొన్న కలకత్తాలో జరిగిన స్టాండెజేషన్ కమిటీ మీటింగ్లో పి ఎల్ ఆర్ బోనస్ పెంపు విషయంలో అధికారులు 98 వేల రూపాయల వరకే పెంచడానికి అంగీకరిస్తే సింగరేణి కార్మిక సంఘం నాయకులు మీటింగ్ ని బహిష్కరించి బయటకు వచ్చి ఆఖరికి కార్మికులకు 1,3000 పి ఎల్ ఆర్ బోనస్ నిర్ణయించడంలో కీలకపాత్ర వహించి నేనెప్పుడూ కార్మిక పక్షపాతిని అని చాటి చెప్పిన జనప్రసాద్ కు సింగరేణి మహిళా కార్మిక సంఘం తరపున మహిళా కార్యకర్తల తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.




# అక్రమ అరెస్ట్‌కు నిరసనగా బిఆర్ఎస్ ధర్నా

**-పోలీస్ స్టేషన్ ముందు**

**బైఠాయించిన బిఆర్ఎస్ నాయకులు**

కాటారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్‌ను పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేశారని నిరసిస్తు సోమవారం ఉదయం కాటారం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించిన నిరసన వ్యక్తం చేశారు. అన్యాయంగా కావాలనే ఉద్దేశపూర్వకంగానే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి అరెస్ట్ చేయడం పట్ల స్టేషన్ ముందు బైఠాయించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ యూత్ మండల



అధ్యక్షులు రామిళ్ల కిరణ్ మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్‌ను అక్రమ అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పోలీస్ స్టేషన్‌ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చుకుంటున్నారని, పోలీసులు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసుకొని డ్యూటీలు చేయడమే తక్కువయ్యిందని ఆరోపించారు. స్టేషన్ ముందు ధర్నా చేయడంతో ఆందోళనకారులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ధర్నా నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మహాముత్తారం మండల అధ్యక్షులు మార్క రాము గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జక్కు శ్రవణ్, శ్రీలక్ష్మీ చౌదరి, మానెం రాజబాపు, రామిళ్ల రాజబాపు, కొండగోర్ల వెంకటస్వామి, పూర వెంకటేశ్వర రావు, చీమల వంశీ, వంగల రాజేందర్, ఉప్పు సంతోష్, కాటారపు రాజమౌళితో పాటు తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ల మంజూరి కోసం మంత్రికి వినతి

మహదేవపూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల గంగపుత్ర, మైనార్టీలకు కమ్యూనిటీ హాల్‌లను మంజూరు చేయాలని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వాటర్స్‌లో ఐటీ, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్, యూత్ నాయకులు తునూరి సంతోష్, ముంగి మహేష్‌లు ఉన్నారు.

## సరస్వతి శరణం మమ

**-మహా సరస్వతి ఆలయంలో చిన్నారులకు అక్షర స్వీకారం**

**-విశేష పూజలందుకున్న మహా సరస్వతి అమ్మవారు**

మహదేవపూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైన శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రంను పురస్కరించుకొని సరస్వతి అమ్మవారికి ఆలయ అర్చకులు విశేష పూజలు అందించారు. భారతదేశంలో మూడు సరస్వతి ఆలయాలు కలిగి ఉండగా కాశ్మీర్‌లో బాల సరస్వతి, బాసరలో జ్ఞాన సరస్వతి, శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయంలో కొలువుదీరినటువంటి మహా సరస్వతి అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు ప్రవల సరస్వతి, వృద్ధ సరస్వతి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గొప్ప విశేషమైనటువంటి మూల నక్షత్రం రోజున మహా సరస్వతి ఆలయంలో అర్చకులు చిన్నారులకు అక్షర స్వీకారం, అఖండ విద్య, ప్రజ్ఞ, మేధస్సు కోసం శ్రీకారం చుట్టారు. ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, చిన్నారులకు పలకలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎస్ మహేష్, అర్చకులు వేద పండితులు, ప్రజా ప్రతినిధులు, దేవస్థానం సిబ్బంది, భక్తులు, కాళేశ్వరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు సింహ వాహనంపై అమ్మవారి వాహన సేవ

మహదేవపూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు మంగళవారం సాయంత్రం 5గంటలకు సింహ వాహనంపై అమ్మవారి వాహన సేవ(ఊరేగింపు) కార్యక్రమాన్ని దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు, గ్రామస్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని సింహ వాహనంపై ఉండే అమ్మవారిని దర్శించి పునీతులు కావాలని కోరారు.

## దాడి కేసులో రిమాండ్‌కు తరలింపు

కాటారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

గత సంవత్సరం మారగోని స్వామి అనే వ్యక్తిని కాటారం గ్రామానికి చెందిన జోడు శ్రీనివాస్, కొండపర్తి రమేష్ అనే వ్యక్తులు కాటారంలోని ఓ రిసెప్షన్ కార్యక్రమంలో దుర్భాషలాడి ఇష్టం వచ్చినట్లు కొట్టి, పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టే ప్రయత్నం చేశారని, అదేవిధంగా గొంతు పిసికి చంపే ప్రయత్నం చేయబోగా అక్కడే ఉన్నవారు ఆపడంతో నిందితులు అక్కడి నుంచి తప్పించుకొని పోయారని కాటారం పోలీసులు తెలిపారు. ఇట్టి కేసులో ప్రధాన నిందితునిగా ఉన్న జోడు శ్రీనివాస్‌ను ఆదివారం రాత్రి అదుపులోకి తీసుకొని సోమవారం జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా ఇట్టి అరెస్ట్‌ను కొంతమంది వ్యక్తులు అక్రమ అరెస్ట్‌గా చిత్రీకరించడం జరుగుతుందని తెలిపారు. కాగా ప్రధాన నిందితునిపై గతంలో కూడా పలు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## విధుల్లో చేరిన డిప్యూటీ కలెక్టర్‌గండ్ర నవీన్ రెడ్డి

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన గండ్ర నవీన్ రెడ్డి సోమవారం ఉదయం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు జాయినింగ్ రిపోర్ట్ సమర్పించారు. విధుల్లో చేరిన నవీన్ రెడ్డిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం తండ్రి, తండ్రి బంధు మిత్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర కేడర్‌లో డిప్యూటీ కలెక్టర్‌గా నియామకం పొందడం అభినందనీయమని అన్నారు. విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని బాధ్యతలను సమర్థవంతంగా నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కోచింగ్ తీసుకున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఉద్యోగ సాధనలో ప్రోత్సహించిన తల్లితండ్రులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**-వ్యక్తికి తీవ్ర గాయాలు..**

కాటారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌పల్లికి చెందిన మాచర్ల మల్లేష్ అనే వ్యక్తి ఆర్టీసి బస్సు ఢీకొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. మల్లేష్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆర్టీసీ బస్సు మహదేవపూర్ రోడ్డులోని సబ్‌స్టేషన్ సమీపాన ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈసంఘటనలో మల్లేష్‌కు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమించడంతో హుటాహుటిన 108 అంబులెన్స్‌లో భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

## బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా, ఆడబిడ్డల ఆరాధన పండుగగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నట్లు తెలిపారు. అలాగే దసరా పండుగ శక్తి ఆరాధనకు సంకేతమని, ఈ రెండు పండుగలు ప్రజలందరికీ ఆనందం, సౌఖ్యం, ఐకమత్యం కలిగించాలని ఆకాంక్షించారు. 9 రోజుల పాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట, పాటలతో దిగ్విజయంగా జరుపుకున్నారని తెలిపారు.

## చంద్రుపల్లి వాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలి

**-మంత్రికి విన్నవించిన కొండగోర్ల సంతోష్, బల్లి సురేందర్**

మహదేవపూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం చంద్రుపల్లి వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును యూత్ కాంగ్రెస్ నాయకులు కొండ గోర్ల సంతోష్, కళాకారుడు బల్లి సురేందర్‌లు హైదరాబాదులో కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో, అన్నారం బ్యారేజ్ దిగువన ఉన్న ప్రాంతాల పంటలు సుమారు 300 పైచిలుకు ఎకరాలలో నష్టం వాటిల్లుతుందని దీంతో రాకపోకలు నిలిచి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి తెలిపారు. నూతనంగా ఏర్పడిన చంద్రుపల్లి గ్రామపంచాయతీలో రేషన్ దుకాణం లేక గ్రామ ప్రజలు ప్రతినెల అన్నారం గ్రామానికి వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని, చంద్రుపల్లి గ్రామానికి తక్షణమే రేషన్ దుకాణం మంజూరు చేయించాలని, హై లెవెల్ వంతెన నిర్మించే విధంగా చొరవ తీసుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త












ఇలాంటి రిజర్వేషన్లు ఎలాంటి ఆంక్షలు లేకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జేఏసీ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం ఆదేశానుసారము రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు ఎన్నికల సంఘం అవకాశం ఉన్నచోట స్థానిక సంస్థలైన జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు. జేఏసీ నాయకులకు అవకాశం కల్పించడంతోపాటు ఆయావోట్లలో ఏకగ్రీవం అయ్యేలా చూడాలని వారు కోరారు ఈ సందర్భంగా జేఏసీ నర్సంపేట డివిజన్ తోపాటు నల్లబెల్లి మండల నాయకులు ఆకుల సాంబారావు,వరికె కొర్నెల్, బట్టు సాంబయ్య, బోట్ల పవన్, వేముల రాజు, ఊటుకూరి చక్రపాణి, ఎన్నమల్ల నరసయ్య, మామిండ్ల పెద్ద ఐలయ్య, మామిండ్ల చిన్న ఐలయ్య, బోట్ల నరేష్, బత్తిని మల్లయ్య, తో పాటు పలువురు తెలంగాణ ఏర్పాటు కోసం సుమారు 14 సంవత్సరాలు నిర్విరామంగా ఉద్యమించిన ఉద్యమ నాయకులు మేధావులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు, లాటి దెబ్బలు, కేసులు, జైలు జీవితా లు, అనుభవించి చిన జేఏసీ నాయకులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఇలాంటి ఎన్నికల సమయంలో అలాంటి ఉద్యమకారులను పాలకులు విస్మరించకుండా, అవకాశం కల్పించాలని తద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన యువ నాయకులకు నాయకులకు గుర్తింపు లభిస్తుందని పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు, సుమారు 14 సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం



విశ్రమించి అనేక రకాల ఉద్యమాలను కొనసాగించి వారి భవిష్యత్తును సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు, ఇలాంటి అప్పుడే అలాంటి ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని ఇదే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న సుదినానికి నిదర్శనమని పలువురు వారి అభిప్రాయాలను తెలియజేశారు.

## కుల వ్యవస్థ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడుదాం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



ప్రజల ఐక్యతకు ప్రధాన అడ్డంకిగా మారిన కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రజలంతా సంఘటితంగా పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు పిలుపునిచ్చారు. సోమవారం చెన్నారావుపేట మండలం కొనపురం లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, కుల నిర్మూలనే ధ్యేయంగా మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన" సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ వారోత్సవాలు పురస్కరించుకొని సెప్టెంబర్ 24 నుండి 30 వరకు నిర్వహించే కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఓట్లు, సీట్లు, రాజకీయ అధికారం కోసం పాలకవర్గ పార్టీలు కుల వ్యవస్థను పెంచి పోషిస్తూ, ప్రజల్లో కుల వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిజెపి ఆర్ఎస్ఎస్ బ్రాహ్మణీయ మనువాద ఆధిపత్య విధానాలు అనుసరిస్తున్నదని, దీనివలన దేశంలో దళిత, గిరిజన, బడుగు, ముస్లిం మైనారిటీ అణగారిన వర్గాలపై కుల, మత వివక్ష, అణిచివేత, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, సురేష్, ఎల్లయ్య, కొమ్మలు,చింటు, గణేష్, రాజయ్య, రాజు, రంజిత్ పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ కూసింది

**-ఎన్నికల నియమాలు పాటించాలి**

నల్లబెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త




రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవా రం నుండి ఎన్నికల కోడ్ ను ప్రారంభించింది. దీంతో ఎన్నికల కోడ్ కూసిందని నినాదం తో మండల ప్రజలు స్థానిక ఎన్నికల విషయాన్ని చర్చించుకుంటున్నారు. స్థానిక



తాసిల్దార్.ముప్పు కృష్ణ, ఎంపీడీవో. పి.రవి స్థానిక ఎస్సై వి గోవర్ధన్ లు విడివిడిగా మాట్లాడుతూ... రెండవ సాధారణ స్థానిక ఎన్నికలు 2025 సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూలు ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు.బతుకమ్మ దసరా పండగలకు సంబంధించిన ఫ్లెక్సీలతో పాటు, రాజకీయపరమైన పార్టీల ఫ్లెక్సీలు ఆయా గ్రామాలకు కూడలిలో ఏర్పాటు చేయకూడదు అన్నారు,. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఎన్నికల కొడుకు విరుద్ధమన్నారు.ఎన్నికల కోడ్ ప్రారంభమైనందున ఎన్నికల పరివర్తన నియమాలను ఉల్లంఘించకూడదని వారు మండల ప్రజలను కోరారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో ఒక పార్టీపై ఇంకో పార్టీ వారు విమర్శలు చేయడం లాంటి విషయాలు అనవసరమైన వ్యంగంగా ఉండే ఫోటోలు పంపించినట్లయితే వారిపై ఎన్నికల అధికారులు సూచించిన విధంగా చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. దసరా ఉత్సవాల్లో రాజకీయాలకు సంబంధించిన అలజడిగా సృష్టిస్తే వారిపై సైతం కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. మండల ప్రజలు రెవెన్యూ,పంచాయతీ రాజ్,పోలీస్ శాఖలకు సహకరించి ప్రశాంత వాతావరణంలో పర్వదినాలు జరుపుకోవడంతో పాటు స్థానిక ఎన్నికలు పూర్తిగా జరిగే వరకు ఎలాంటి అలజడులకు తావివ్వకుండా నల్లబెల్లి మండలాలో శాంతియుతంగా ఎన్నికలు జరిగాయని మన మండలాన్ని మిగతా మండలాలు ఆదర్శంగా తీసుకునే విధంగా ఉండాలని వారు మండల ప్రజలను కోరారు.

## తల్లిని కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సహాయం

నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



కొద్ది రోజుల క్రితం నర్సంపేట మండలం ముగ్దుంపురం గ్రామంలో ముద్రబోయిన రజిత అనారోగ్య రీత్యా అకాల మరణంతో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని పీఆర్ ముదిరాజ్ సేవా సమితి పరామర్శించారు. అనంతరం దాతలు సహకారంతో సేకరించిన నగదు ఇరవై వేల రూపాయలను పీఆర్ ముదిరాజ్ సేవా సమితి సేవకులుతాళ్ళ రవిందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ పరామర్శలో ముగ్దుంపురం గ్రామ కుల పెద్దలు పెండ్యాల, సదానందం, మాజీ సర్పంచ్ ప్రభాకర్, కుల పెద్దమనిషి కోల భాస్కర్, చింతకాయల సుమలతసతీష్‌లు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



సద్దుల బతుకమ్మ పర్వదిన వేడుకలు మండలంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. 9 రోజుల పాటు రోజొక్క తీరు పూలతో వెలుగొందిన బతుకమ్మను చివరి రోజు సద్దుల బతుకమ్మతో చేపట్టారు. ఉదయం నుండే గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారులు, యువతులు అనే వయోబేధం లేకుండా వారంతా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలతో తరలి వచ్చారు. ఇందు కోసం ఏర్పాటు చేసిన వేదికల వద్ద తీరొక్క పూలతో పేర్చినర బతుకమ్మలతో ఆటపాటలతో సందడి చేశారు. మరోవైపు వాతావరణం అనుకూలంగా ఉండటంతో మహిళలు రాత్రి వరకు బతుకమ్మలతో సందడి చేశారు. అనంతరం సమీపంలోని జలాశయాల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్లీ కొలుస్తామంటూ సాగనంపారు. అలాగే భక్తిభావానికి ప్రతీకగా మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. కాగా గ్రామాలు ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేపట్టారు.

## యూరియా కోసం రైతులు అధైర్యపడొద్దు

దుగ్గొండి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు అధైర్యపడొద్దని మండల వ్యవసాయాధికారి మాధవి అన్నారు. మండలంలోని దుగ్గొండి ఆగ్రోస్ వెంకటాపురం, మహ్మదాపురం, దేశాయిపల్లి గ్రామంలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఎవరు ఆందోళన చెందకుండా లైన్లో నిలబడి క్రమపద్ధతిలో ఉండి ఒకరి తర్వాత ఒకరు తీసుకోవాలన్నారు. ప్రతి రైతుకు అందేవిధంగా చేస్తామన్నారు. మండల కేంద్రం ఆగ్రోస్‌కు 333 బస్తాలు 15 మెట్రిక్ టన్నులు, దేశాయిపల్లి 222 బస్తాలు 10 మెట్రిక్ టన్నులు, వెంకటాపురం 333 బస్తాలు 15 మెట్రిక్ టన్నులు, మహ్మదాపురం 444 బస్తాలు 20 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రావుల రణధీర్‌రెడ్డి, ఏఎస్ఐ ప్రభాకర్, పిఏసీఎస్ చైర్మన్ బిక్షపతి, రమేష్, ఏఈవోలు హనుమంతు, వైజయంతి, రాజేష్, విజయనాయక్, సిబ్బంది రాజబాబు, రాకేష్, రవి, పోలీసులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం వాయిదా

నల్లబెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



సోమవారం నుండి ఎన్నికల కోడ్ అమలు కావడంతో మండలంలోని కొండాపూర్ గ్రామంలో నేడు అనగా మంగళవారం జరగవలసిన పౌర హక్కుల దినోత్సవాన్ని వాయిదా వేసినట్లు తాసిల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. మళ్లీ పౌర హక్కుల దినోత్సవం ఏ రోజు జరుగుతుందో ప్రకటిస్తామని మండల ప్రజలకు ఆయన తెలిపారు.

# నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ డా.శబరిష్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

ములుగు జిల్లా కేంద్రం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ డా.శబరిష్.పి,ఐపీఎస్ నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ కోర్టులో ట్రయల్ లో ఉన్న కేసుల గురించి ఆరా తీసి, ప్రతికేసులోను తప్పనిసరిగా సాక్షులకు, ముద్దాయిలకు సమన్లు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కోర్టు కానిస్టేబుల్ లు విధులు నిర్వహించాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసినందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఆటంకాలు కలిగించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎవరూ కూడా డబ్బులు, మందు, ఇతర వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్, సస్పెక్ట్ షీటర్స్ గురించి ఆరా తీసి, వారిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఉండాలని, వారి వివరాలను ఎప్పటి కప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసుల వివరాలపై పోలీస్ స్టేషన్ ల వారీగా ఆరా తీసి, కేసులలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ప్రతి కేసులోనూ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ఫైల్ అప్డేట్ చేయా లని ఆదేశాలు జారీ చేశారు.దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని, పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి అని







ఆదేశించారు. పాత కేసుల దర్యాప్తులో పురోగతిని పరిశీలించి, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.అదే విధంగా జిల్లాలో ఇసుక అక్రమ రవాణ పైన నిఘా ఉంచాలని అన్నారు. చెక్ పోస్టులలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఇసుక అక్రమ రవాణా ను కట్టడి చేయాలని ఆదేశించారు.అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటుపై ప్రజలలో అవగాహన తీసుకొని వచ్చి కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు.రోడ్డు ప్రమాదాలపై ప్రజలలో అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు.యువత ఆన్లైన్ బెట్టింగ్ వలలో పడి మోసపోకుండా పోలీస్ స్టేషన్ ల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ ని ప్రోత్సహిస్తే వల్ల పైన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారి చేశారు.యువత, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా సైబర్ క్రైమ్ నేరాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధి లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డి సి ఆర్ బి డి ఎస్ పి కిషోర్ కుమార్, ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కుమార్, సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ , సిఐ ములుగు సురేష్, సిఐ వెంకటాపురం రమేష్, సిఐ పస్రా దయాకర్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వరరావు, ఎస్ఐ వెంకటాపూర్ రాజు, ఎస్ఐ పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఏటూరునాగారం రాజ్ కుమార్, ఎస్ఐ మంగపేట సురేష్, ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ వాజేడు సతీష్ , ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్సై వెంకటాపురం తిరుపతి, డిసిఆర్బి ఎస్సై జగదీష్, మరియు ఐటీ కోర్ టీం, డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ I డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన మోనికను అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

కష్టపడితే ఫలితం వస్తుందనడానికి నిదర్శనం అని కితాబు తెలంగాణ పోలీస్ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచేలా నడుచుకోవాలని ఆకాంక్ష ఈరోజు అనగా 29.09.2025 నాడు ములుగు జిల్లా కేంద్రం లోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలానికి చెందిన గ్రూప్ వన్ డిఎస్పి ఉద్యోగాన్ని సాధించిన మోనిక , వారి తల్లిదండ్రులను జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ శాలువా కప్పి సన్మా నించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొదటగా కష్టపడి ఉద్యోగం సాధించిన మోనికను అభినందించారు. అదేవిధంగా ఎల్లవేళలా తనకు వెన్నుదన్నుగా ఉండి తనను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులను అభినందించారు. ఏ విధంగా అయితే ఉద్యోగం కోసం కష్టపడ్డారో ఉద్యోగంలో కూడా అదే విధంగా కష్టపడి విజయం సాధించాలని, తమ తల్లిదండ్రుల ఆశలు సాధించాలని ఆకాంక్షించారు. తెలంగాణ పోలీస్ కుటుంబం లోకి తనను సాధరంగా ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగమైనా సాధించి తీరుతారని, ప్రపంచ మంతటికి పరిచయ మవుతారని, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెడతారని, దానికి ఉదాహరణ మోనిక అని అన్నారు. ఉద్యోగం రాకముందు మనం ఒక లక్ష్యం పెట్టుకొని ఏ విధంగా అయితే ఉంటామో, ఏ విధంగా ఆలోచిస్తామో ఉద్యోగం వచ్చాక కూడా ఏ లక్ష్యం కోసం అయితే కష్టపడ్డామో ఆ లక్ష్యం సాధించేంతవరకు అదేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఎల్లప్పుడూ ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచిం చారు. తెలంగాణ పోలీస్ దేశంలోనే ఉత్తమ పోలీసు వ్యవస్థగా పేరొందిందని, అందులో మీరు భాగమవుతున్నారని, పోలీస్ వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ అభినందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్ , ములుగు డి.ఎస్.పి రవీందర్ , ఇనస్పెక్టర్ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, మోనిక కుటుంబ సభ్యులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేయూ డిగ్రీ రివాల్యుయేషన్ ఫలితాలు విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :**

మే 2025న నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ మొదటి, రెండవ, మూడవ, నాల్గవ సెమిస్టర్ “ పునర్ ముల్యాంకన” ఫలితాలను సోమవారం వెల్లడించినట్టు పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్సైట్ లో చూడవచ్చు అని వెల్లడించారు.

## ములుగు వార్త

# భారతాన్ని కదిలించిన శక్తి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**



భారత దేశాన్ని కదిలించిన శక్తి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనిఆర్ ఎస్ ఎస్ ములుగు జిల్లా సహకార్యవాహ ముక్కు సుబ్బారెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆర్ ఎస్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించగా.. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార్యవాహ ముక్కు సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ.. దేశంలో జరుగుతున్న అనేక అంశాలపై స్వతంత్ర పూర్వం హిందువులపై జరుగుతున్న అకృత్యాలను, హిందూ హిందువుగా చెప్పుకోలేని పరిస్థితి ఉండేదని, అందుకే డాక్టర్ జి ఆర్ ఎస్ ఎస్ స్థాపించారని అన్నారు. 100 సంవత్సరాల చరిత్రలో మన దేశం భారతదేశాన్ని విశ్వ గురువు ఎదిగిందని, విదేశీ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడాలని, సమాజంలో ఐదు రకాల మార్పులు పంచ పరివర్తన తీసుకురావాలని, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం, కుటుంబాన్ని సంస్కరించుకోవడం, సామాజిక సమరసత, పౌరులందరూ రాజ్యాంగాన్ని అనుసరించడం, పౌర విధులను ఆచరించే విధంగా ప్రతి పౌరుడు ఈ దేశాన్ని ఈ ధర్మాన్ని గౌరవించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖులు భాషపోయిన మహేందర్, జిల్లా శారీరక ప్రముఖ సంపత్, మండల ప్రముఖ ముప్పు పూర్ణేందర్, స్వయం సేవకులు పల్నాటి కోటయ్య, లేగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బయక్కపేటలో అంబరాన్నంటిన సంబరాలు

**కాటాపురంలో వైభవంగాసద్దు ల బతుకమ్మ సంబరాలు,,**

**పాతబస్టాండు, రామాలయం, క్రాస్ ర,డ్డుల్లో సంబరాలు,,**

**అన్నారం పెద్దచెరువులో బతుకమ్మ నిమజ్జనం,,**

**మేడారం ప్రభాతవార్త్య 29** బతుకమ్మ సంబరాల్లో బాగంగా సద్దుల



బతుకమ్మను వైభవంగా ఆడారు.బయక్కపేటలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి ,బారీ ఎత్తునమహిళలు వందలసంఖ్యలో చేరుకున్నారు ఇదెక్కడి విచిత్రమొ కాని మండల వ్యాప్తంగా ఎన్నడు,కనివిని ఎరుగని తరహాలో బయక్కపేటలో బతుకమ్మ సంబరాలు జరుగడం జిల్లాలోనె సంచలనంగా మారింది అంటున్నారు.మండలంలోని కాటాపురంలో పాతబస్టాండులో, క్రాస్ రోడ్డులో, రామాలయవీదిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రాత్రి 7 గంటలనుంచి 9 గంటలదాక గద్దెలవద్దనె ఆటపాటలతో సంబరాలు చేశారు. 10 గంటలకు కాటాపురంలోని ముదుప్రాంతాల మహిళలు బతుకమ్మలతో కదిలి అన్నారం పెద్దచెరువులో వేశారు, ఈరోజుతోసద్దుబతుకమ్మ సంబరాలు ముగిశాయి.

# పసరలో అట్టహాసంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ సంబరాలలో ఆడపడుచులు.
తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చిన ఆడపడుచులు

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర లోసద్దుల బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సోమవారం అంగరంగ వైభవంగా, జరుపుకున్నారు.పసర గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన జంపన్న వాగు, గుండ్ల వాగు సమీపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి అద్దం పట్టే రీతిలో సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమావాస్య 21 తేదీన ఆదివారం నుండి ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుకలు మొదలవడంతో, ఆదివారం నుండి శనివారం ఉదయం వరకు తుఫాన్ ప్రభావంతో ప్రతిరోజు వర్షాలు కురవడంతో ఆడ పడుచులు ఆరురోజులు సాయంత్రం సమయంలో ఆటపాటలు ఆడలేకుండా అయిపోయింది. ఆదివారం సాయంత్రం నుండి వర్షం లేక పోవడంతో బతుకమ్మ ఆటపాటలు కొన సాగించారు. 9వ రోజు సోమవారం సద్దుల బతుకమ్మ సాయంత్రం ఐదు గంటల నుండి అదే విధంగా ప్రారంభమై బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు పసర నాగారం,7,8,9 వార్డులో, ఎస్సీ కాలనీ, రాంపూర్10,11 వార్డులో , అభ్యుదయ కాలనీ, వాడవాడల గ్రామపంచాయతీ వారు సహకారంతో దయ్యాలవాగు, పసర 163 వ జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కొండ్రెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్ హాల్ లో, రాంపూర్ వార్డు ప్రజలకు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆనంద ఉత్సవాల మధ్య ఆట పాటలతో, బతుకమ్మ బతుకమ్మ రూపంలో ఎత్తుకొని ఊరి పులిమెరలో ఉన్న బతుకమ్మ గద్ద, జంపన్న వాగు, దయల వాగు, గుండ్ల వాగుల సమీపంలో గ్రామపంచాయతీ వారు ఏర్పాటు చేసిన బతుకమ్మ ప్రాంగణంలో ఆడపడుచులు, కోలాటం వేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ కులా హంగా గడిపి రావమ్మ బతుకమ్మ అంటూ బతుకమ్మని ఎనిమిది గంటలసమయంలో





వాగులలో నిమజ్జనం చేశారు. స్థానిక, సిఐ పత్తిపల్లి దయాకర్, ఎస్సై అచ్చు కమలాకర్ మాట్లాడుతూ,మండల ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకున వేల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సురక్షితంగా సంతోషంగా, బతుకమ్మ వేడుకలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా ఎస్సై అచ్చు కమలాకర్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు**
**మండలంలో అంబరాన్ని అందుకున్న బతుకమ్మ సంబరాలు**
**బతుకమ్మ ఏర్పాట్లు పూర్తిచేసిన గ్రామపంచాయతీ అధికారులు**
**బందోబస్తు నడుమ బతుకమ్మ వేడుకలు**

మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం మిన్నంటాయి. మండలంలో (18) గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ముందస్తుగా ఆదివారం సాయంత్రం సమయానికి బతుకమ్మ ఆడే స్థలాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు.మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారి, లక్నవరం చెరువు రెండు ఫీట్ల ఎత్తుతో మత్తడి పోస్తున్నది. మత్తడి పోయడంతో మండలం కేంద్రంలో ఉన్న దయ్యాల వాగు బ్రిడ్జి సమీపంలో ఉన్న బతకమ్మ ఆడే ప్రదేశంలో భారీగా వరద నీరు నిలిచింది. మండల కేంద్రంలో ఉన్న స్థలాలు బురద మయం కావడంతో, గ్రామపంచాయతీ అధికారులు 163 జాతీయ రహదారిపై భారీగా బార్ గేట్లు, చేశారు. మండల కేంద్ర ప్రజలు జాతీయ రహదారిపై బతుకమ్మ వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించారు. అలాగే చల్వాయి గౌరారం చెరువు, దగ్గర గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆడపడుచులు, తంగేడు, గునుగు, బంతి, వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను తయారు చేశారు. మచ్చాపూర్, బుస్సాపూర్, గ్రామంలలోచల్వాయి గౌరారం చెరువు, మెట్ల గూడెం ముత్తాపూర్, టపమంచ, రాఘవపట్నం దయ్యాలవాగు, కర్లపల్లి, గుండ్ల వాగులో, లక్ష్మీపురంచెరువు కట్ట ప్రక్కన ,దయ్యాల వాగు బతుకమ్మ ప్రాంగణంలో బతుకమ్మలను పెట్టి, ఆడబిడ్డల పాటలతో ఉయ్యాల పాటలతో బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం పక్కన ఉన్నచల్వాయి గౌరారం, దయ్యాలవాగు లోబతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేసి ఒకరినొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ పత్తిపల్లి దయాకర్, ఎస్ ఐ అచ్చు కమలాకర్, తన సిబ్బందితో కలిసి 18 గ్రామ పంచాయతీలలో పసర పోలీసులు గట్టి బందబస్తు నిర్వహించారు. పండగ పురస్క రించుకొని బతుకమ్మ ప్రాంగణంలో దయ్యాల వాగు వద్ద, 18, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై లైట్లు నుఏర్పాటు చేశారు.

# ఏటూర్‌నాగారం వార్త

## బతుకమ్మతల్లి విగ్రహాన్ని ప్రారంభోత్సవం చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య.



**మంగపేట సెప్టెంబర్29, ప్రభాతవార్త .** మంగపేట మండలంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన విగ్రహాల ప్రారం భోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య. హాజరయ్యారు. ఆయనకు పూల వర్షంతో మహిళలు స్వాగతం పలికారు. శిలాఫలకం ముందు కొబ్బరి కాయ కొట్టి, విగ్రహాల ప్రారంభోత్సవం చేశారు.తెలంగాణా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి , దనసరి.అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శికుంజా.సూర్య మంగపేట మండలంలోని బతుకమ్మ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ విగ్రహ ప్రారంభోత్సవానికి విచ్చేసి,శిలాఫలకం ముందు కొబ్బరికాయ కొట్టి,విగ్రహ ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ,,ఇలాంటి గొప్ప ఆలోచన చేసి,దాతలు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి గొప్ప గొప్ప పనులు చేస్తున్నందుకు అభినందించారు.ఇట్టి కార్యక్రమానికి ఎల్లవేళలా సహకరించి, మహిళలకు అండగా నిలబడి ముందుండి నడిపించిన మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే,మంగపేట ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే,మహిళా సంఘాల నుంచి ఇంకా ప్రహరీగోడ, చిన్న పార్క్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని సూర్య హామీ ఇచ్చారు.బతుకమ్మ తల్లి మహిళా సంఘం సూర్య ని సన్మానించగా,సూర్య యూత్ అందరు కలిసి దాతలను సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమానికి వారితో పాటు,, మండలంలోని సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,జిల్లాలోని యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మేడారంలో పనులకు అంకురార్పణ

భూమి పూజ చేసిన పూజారులు
ఎండో మెంట్ ఈ .ఓ, మహాజాతర పనులు అంకురార్పణ చేసిన పూజారులు,,
ఇక నుంచి జాతర పనులు చేపట్టవచ్చనే సంకేతాలు,
ఇప్పటికైన అధికారులు పనులకు కదిలేనా?



**మేడారం ప్రభాతవ్వార్త 29** మహాజాతర పనుల్లో ముఖ్యమైన అమ్మవార్ల గద్దెల పనులకు మూహుర్తం కుదిరింది. వంచిరాజు అయినందున సమ్మక్క సారలమ్మ పూజారులు భూమిపూజ చేశారు. గద్దెలపనులకు ముహుర్తం ఖరారు చేసినట్లు తెల్సింది,పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో మేడారం, కన్నెపెల్లి, బయక్కపేట పూజా రులు ఎండోమెంట్ ఈ ఓ మేకల వీరస్వామి, ఈభూమిపూజలో పాల్గొన్నారు. గద్దెల నిర్మాణం పనులు చేట్టెందుకు పూజారులు అమ్మవార్లకు పసుపు, కుంకుమ, లు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. దీంతో మొదటి సారిగా మూహుర్తం నిర్ణయించినట్లయింది, ప్రభుత్వం నుంచి సంకేతాలు రావడం మూలంగా పూజారులు గద్దెలకు భూమిపూజకు కదిలినట్లు తెల్సింది, అనంతరం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవింద రాజు లకు పూజలు చేసి మొక్కులు సమర్పించారు. ఈకార్యక్రమంలో పూజా రులు మునేందర్ ,కొక్కెరకృష్ణ, కాకసారయ్య, రాణారమేష్, చందాగోపాల్ రావు, చందా రఘుపతిరావు, గోవర్దన్ , సిద్దబోయిన హసంతరావు, సి,కృష్ణ, భుజంగా రావు, జనార్దన్ ఆలయపూజారి సిద్ద బోయిన ఆరుద్ర కుమార్ స్వామి, వెంకన్న ఎండోమెంట్ సిబ్బంది తదితరులు. ఈక్రమంలో మిగతా పనులు చేసుకు నెందుకు అవకాశాలు కలుగ నున్నాయి. మంచిరాజు అయినందున మిగతాపనులు ఎప్పుడైన ఏరోజైన చేపట్టెందుకు వీలు ఉంటుంది.

## తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు రూపం బతుకమ్మ

పూల వనాన్ని తలపించిన బతుకమ్మ సంబరాలు
ఆటపాటలతో ఊరువాడ పులకరింత
తీరొక్కపూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29:** మండల కేంద్రంలో తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఆటపాటలతో ఊరువాడ పులకరించింది. తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేకతను ప్రతి బింబించే పండుగ బతుకమ్మ , ప్రకృతిని పూజిస్తూ ,సాంప్రదాయాలను కాపాడుతూ, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై రోజు కు ఒక్క తీరుతో బతుకమ్మ సంబరాలు జరుపుకొని చివరి రోజు 9వ రోజు సద్దుల బతుకమ్మ ను అత్యంత వైభవంగా జరుపు కోవడం ఆనవాయితీ . స్థానిక శివాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణం, రామాలయం, బొడ్రాయి సెంటర్ , బస్టాండ్ సెంటర్, మరియు వివిధ ప్రధాన కూడళ్లలో సోమవారం బతుకమ్మలను మహిళలు ,చిన్నారులు తీరొక్క పూలతో పోటీలు పడుతూ సర్వాంగ సుందరంగా పేర్చి ఆకర్షణగా నిలిచారు. ఆ యా ప్రాంగణాల్లో చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం మహిళలు స్థానిక జంపన్న వాగులో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పోయిరా బతుకమ్మ పోయిరావంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## క్రికెట్ క్రీడలో అంతర్జాతీయ స్థాయికి పయనం రేవంత్ ప్రస్థానం!

మేడారం ప్రభాతవార్త్త 29




చిన్న వయసు లో ఉన్నప్పటికి క్రికెట్ క్రీడలో విజృంబన చేస్తున్నాడు ఈ యువ క్రీడాకారుడు. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురంకు చేందిన పాలకుర్తి రేవంత్ గౌడ్ క్రికెట్ క్రీడలో రాష్ట్రస్థాయిలో విజయ పరంపరను సాదిసున్నాడు. కోచ్ అజ్మీరసురేష్ శిక్షణ లో బాగా నైపుణ్యత, ప్రతిభను పెంచుకున్నాడు. జిల్లానుంచి రాష్ట్రస్థాయిలో జరిగిన క్రికేట్ క్రీడలో ఇతను ఉన్నజట్టు గెలవడం ఎంతో గొప్పతనంగా నిలిచింది. ఎక్కడో మారుమూల గ్రామం కాటాపురంలో ఉన్నప్పటికి, తనప్రతిభను ఆటలోచూపి గెలవడం అందరి అభిమానం పొందాడు. అందరి ఆశీర్వాదంతో ఉత్తరాఖండ్ హరిద్వార్ లొ జరిగిన ఆటలో పాల్గొని అందరు ఆశ్చర్యపో విధంగా ఆడిన జరిగింది. పెదరికంలో ఉన్నప్పటికి ఆటలో తనప్రతిభను చూపించాడు. రాష్ట్రస్థాయిలో కాటాపురం పేరుమారుమోగింది. తాను ఎందులోను తక్కువ కాదని నిరూపించాడు. క్రికేట్ క్రీడలో రాణించి తనప్రస్థానం అంతర్జాతీయ స్థాయిలో పయనించాలని అందరూ ఆశీర్వదించాలి.

# హనుమకొండలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వాడ వాడల తెలంగాణ సంస్కృతి ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు

*సెప్టెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*





హనుమకొండలో వాడ వాడలా బతుకమ్మ సంబరాలు చివరి రోజు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు హనుమకొండలో వాడ వాడల సమీపంలో ఉన్న గుళ్ళు గోపురాల మధ్య ఘనంగా జరిగాయి. మహిళలు తీరక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఆహ్లాదకరంగా భక్త పారవశ్యంతో సద్దుల బతుకమ్మ పండుగ సందడి చేస్తూ సాంప్రదాయ వస్త్రాధారణతో బతుకమ్మ చుట్టూ చేరి ప్రత్యేకంగా రూపొందించిన పాటలకు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ను కీర్తిస్తూ వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించి బతుకమ్మ పండుగను మహిళలు మరింత శోభను తీసుకొచ్చారు. జానపద గేయాలు, కోలాటాలు, మన తెలంగాణ యాస, భాష, బావుకతను కలిగిన పాటలకు కదం కలుపుతూ ఒక బతుకమ్మ తలపించేలా కన్నుల పండుగగా, అద్వితీయంగా పండుగ ఔన్నత్యాన్ని తెలియజేస్తూ అత్యంత ఉత్సాహంతో మహిళలు ఆడుతూ పాడుతూ అత్యంత ఆనందోత్సాలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## ఆదర్శ పురుషుల పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం

**,టేకులగూడెంసెప్టెంబర్ 29 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)**





కాజిపేట్,మండలం,టేకులగూడెం,గ్రామంలోని ఆదర్శ పురుషుల పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం,మహిళా పొదుపు సంఘాల తరహాలోనే పురుషులకూ పొదుపు సంఘాలు ఏర్పాటయ్యాయి.సంఘం అధ్యక్షులు,మాచర్ల.వెంకటేష్,ఘనకుల సందెల. దయాకర్ మాట్లాడుతూ ప్రైవేటు బ్యాంకులు,వడ్డీ వ్యాపారులతో టేకులగూడెం గ్రామస్తులు విసిగిపోయారు.కావాల్సి న రుణాలు లభించక అనేక ఇబ్బందులు పడ్డారు.నేటి పొదుపు రేపటికి మలుపు అనే నినాదంతో పొదుపు బాట పట్టారు. పైసా పైసా కూడబెట్టి లక్షల టర్నవర్ సాగిస్తున్నారు.సొంతంగా ఏర్పాటు చేసుకుని రుణాలు అందజేస్తున్నారు.ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగుతోంది.టేకులగూడెం గ్రామం ఆదర్శ పురుషుల పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం,సంఘాల ఏర్పాటుకు వీరు అర్హులు1)భవన నిర్మాణ పనులపై ఆధారపడే కార్మికులు 2)జొమాటో వంటి సంస్థల తరఫున ఆహారం, 3)కూరగాయలు, నిత్యావసరాలు సరఫరా చేసే గిగ్ కార్మికులు4)ఆటో, రిక్షా, తోపుడుబళ్ల కార్మికులు5)వృద్ధులు, పిల్లల సంరక్షణ కేంద్రాల్లో, ఇళ్లలో పని చేసే వారు6)వీధుల్లో చెత్త సేకరించే కార్మికులు7)పొదుపు మొత్తాలపై ఆరురెట్ల అదనపు రుణం8)ఒక్కో సంఘంలో గరిష్ఠంగా ఐదుగురు సభ్యులు ఉండాలి.ప్రతి నెలా సమావేశమై ఒక్కో సభ్యుడు కనిష్ఠంగా రూ.100 చొప్పున పొదుపు చేయాలి. 3 నెలల తర్వాత పొదుపు మొత్తంపై 3 రెట్లు రుణాన్ని అందిస్తారు.రుణం మొత్తాన్ని సభ్యులు తమ వృత్తి, కుటుంబ అవసరాలకు, ఉపాధి మెరుగు పరుచుకోడానికి వినియోగించుకోవచ్చు.సభ్యులు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లించడం ద్వారా అదనపు రుణం పొందొచ్చు,మడికొండ సమితి లో భాగంగా నడపబడుతున్న ఆదర్శ పురుషుల పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం,టేకులగూడెం అని అన్నారు.

## అంతర్గత విభేదాలు... అయోమయంలో నేతలు

**అభ్యర్థులకు ఎసరుపెట్టే గ్రూపులు స్థానిక సంబరంలో ఇదో రాజకీయం? స్థానిక శంఖారావం షురూ**

*( పరకాల ప్రభాత వార్త )*

పల్లె సీమల్లో రాజకీయ సందడి రాజుకుంది. కాగా రిజర్వేషన్ ల ప్రక్రియ సైతం ముగియడంతో ప్రధాన రాజకీయ పార్టీల్లో అంతర్గత విభేదాలు నెలకొనడం ఆయా పార్టీల నాయకుల పాలిట శాపంగా పరిణమించిందనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విభేదాలు పరకాల ప్రాంత స్థానిక ఎన్నికలపై తీవ్ర ప్రభావాన్ని చూపెడుతుతాయని పలువురు అభ్యర్థుల బరిలో ఉన్నవారు అయోమయ పరిస్థితులను అనుభవిస్తున్నారు. గ్రామాలలో వచ్చే రిజర్వేషన్ ల ప్రకారం ఆయా స్థానాల్లో పోటీ చేయడానికి ఆయా సామాజిక వర్గాలకు చెందినవారు ఒకరికొకరూ సహకరించుకుందామని రాజీపడి సన్నద్ధులయ్యారు. అయితే ఆయా నేతల గ్రూపుల నేపథ్యంలో సీనియర్ లకు ప్రాధాన్యత లభించకపోవచ్చనే నిరాశ కూడా వారిని వెంటాడుతున్నట్లు సిద్ధమవుతున్నది. ఏ పార్టీ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం... గ్రూపుల చరిత్ర సమస్తం అధినేత పారాయణత్వం అన్నచందంగా మారిందని రాజకీయ విధులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయా పార్టీలు ఈ అంతర్గత విభేదాల పర్యవసానం, పరిణామాలు ఎలా ఉంటాయని మాత్రం ఆలోచించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు తప్ప గత పదేండ్ల కాలం మోస పూరిత రాజకీయులను గమనిస్తున్న విద్యావంతులైన ఓటర్లు మాత్రం విజ్ఞతతోనే తమ పాలకులను గమనిస్తున్నారన్నది వాస్తవం అన్నది గుర్తించాలన్నది ముఖ్యమని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు సవాల్ గా మారాయన్నది వాస్తవమని పరకాల ప్రాంత ఓటర్లు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు

## ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

*పరకాల సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ,మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8 వ రోజు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.వేద పండితులు మణిదీప్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద వితరణ దాత కట్కూరి దివ్య రాజ్ కుమార్ సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ప్రముఖ వైద్యులు పోతాని రాజేశ్వర ప్రసాద్, కుంకుమేశ్వర ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు,ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, కాచం గురు ప్రసాద్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, పచ్చిక శంతన్ రెడ్డి, శాలిని శివుడు,శ్రీకాంత్,నిఖిల్,సాం ఋ,రాకేష్, రాజేంద్రప్రసాద్,సత్యం,వర ప్రసాద్,భం ్త్,చర ణ్,శివ,రజనీక ాంత్,అశోక్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో చిన్నారికి ఫిట్స్ఆసుపత్రికి

## తరలించి ఔదార్యం చాటుకున్న హనుమకొండ పోలీసులు

*సెప్టెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితికి చేరిన ఏడాది వయస్సు గల చిన్నారిని హనుమకొండ పోలీ సులు సకాలంలో ఆసుపత్రికి తరలించి ఔదార్యాన్ని చాటు కున్నారు. పద్మాక్షి గుట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో భారీగా జన సందోహం కావడంతో ఓ చిన్నారి కి ఫిట్స్ వచ్చి అస్వస్థకు గురి కావడంతో అక్కడే విధుల్లో ఉన్న హనుమకొండ ఎస్సై కిషోర్, కానిస్టేబుల్ రమణాకర్ స్పందించి చిన్నారిని ప్రథమ చికిత్స చేసి తమ బైక్‌పై సమీపంలోని బంధన్ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.




## ఇంజనీరింగ్ డిప్లమా చేసిన అభ్యర్థులకు ఆర్టీసీ లో అప్రెంటిషిప్ ఆర్టీసీలో నిరుద్యోగులకు గొప్ప అవకాశం

*సెప్టెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:ఆర్టీసీలో ఇంజనీరింగ్, డిప్లమా అభ్యర్థులకు గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. (2020 నుండి మే 2025 మధ్య ఉత్తీర్ణులైన ఇంజనీరింగ్, డిప్లొమా మరియు ఏదైనా గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు సువర్ణావకాశం) . వరంగల్ రీజియన్ లోని టెక్నికల్ నాన్ టెక్నికల్ గ్రాడ్యుయేట్లు మరియు డిప్లొమా అప్రెంటిస్ పోస్టులకోసం అర్హత కలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.శీహాజరు అవ్వ వలసిన తేదీ 07/10/2025సమయం : ఉదయం 10.30 నుండి సాయంత్రం 05.00 వరకు (పని రోజులలో మాత్రమే)(గమనిక: అభ్యర్థులు తప్పనిసరిగా వెబ్ సైటు నందు రిజిస్టర్ చేసుకొని ఉండవలెను) సంప్రదించ వలసిన చిరునామా ప్రాంతీయ అధికారి కార్యాలయం 2 వ అంతస్తు, సిటీ బస్ స్టేషన్ హన్మకొండ మరింత సమాచారం కోసం సంప్రదించండి:99592 26045 కాల్ చేయవలసిందిగా ఒరిజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

స్నేహబంధం ఎంతో విలువైనది కళాశాల ప్రిన్సిపల్ గుర్రం శ్రీనివాస్

*సెప్టెంబర్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ఎన్.ఎస్. ఎస్ విద్యార్థులు వివిధ స్థాయిలో స్థిరపడినప్పటికీ తమ స్నేహ బంధాన్ని కొనసాగించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ అన్నారు. మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఏర్పడిన జాతీయ సేవా పథకం వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ కళాశాల సెమినార్ హాల్లో జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ కే.డీ.సీ అధ్యాపకుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఎన్ఎస్ఎస్ అధికారి కె. సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తాను మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమాలు రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందాయన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా గుర్తింపు తెచ్చుకొని, సినీ ,టీవీ ప్రభుత్వ రంగంలో పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన జబర్దస్త్ ఫేం. డాక్టర్. రాజమోళి మాట్లాడుతూ తాను మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివేటప్పుడు ఎన్.ఎస్.ఎస్ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం వచ్చిందని తానీ స్థాయికి చేరుకోవడానికి ఎన్.ఎస్.ఎస్ వేదిక దోహద పడిందన్నారు. రాజమోళి తనదైన శైలిలో పేరడీ పాటలతో అలరింపజేశారు. ఇంకా, ఈ కార్యక్రమంలో కె.డి.సి,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సీతారాం శ్రీనివాస్ ప్రముఖ గాయకులు మానుకోట ప్రసాద్, మావూరి మల్లేష్ ,బండ వెంకన్న , డిజిటల్ మీడియా ఐ డ్రీమ్ కోఆర్డినేటర్ ప్రవీణ్, రమ, సంధ్య , స్వప్న, శారద, ఝాన్సీ, దీప్తి, ఐలేష్ ,భరత్ ,కళా రమేష్, ఉదయ భాస్కర్, మల్లికార్జున్, వెంకటరమణ, మోహన్ రావు, రవి తదితరులు తమ సహచర ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో అనుభవాలను పంచుకున్నారు. ఎన్ఎస్ఎస్ తమకు మధురానుభూతిని పంచిందన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ

**చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హన్మకొండ వరంగల్ జిల్లాలో వేరువేరుగా సద్దుల బతుకమ్మ**

**సోమవారం హనుమకొండలో ఈరోజు (మంగళవారం) వరంగల్ లో**


**హనుమకొండ పద్మాక్షమ్మ గుట్ట వద్ద భారీగా హాజరైన మహిళలు**

**వరంగల్ ఉర్సు గుట్ట వద్ద ఈరోజే సద్దుల బతుకమ్మ**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం సద్దుల బతుకమ్మ హనుమకొండ వరంగల్ జిల్లాలో వేరువేరుగా జరుగుతుంది. పురోహితుల వైవిధ్యమైన విరుద్ధ ప్రకటనలతో ఈసారి బతుకమ్మ అయోమయంగా జరిగింది. చరిత్ర ప్రసిద్ధిగాంచిన హన్మకొండలోని పద్మక్షమ్మ దేవాలయం వద్ద జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు భారీ ఎత్తున మహిళలు హాజరయ్యారు.. కానీ వరంగల్ లోని ఉర్సు గుట్ట వద్ద మహిళలు బతుకమ్మ ఆడడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి పోలీసులు భారీగా బందోబస్తు కల్పించినా కూడ మహిళలు పెద్దగా ఆసక్తి చూపలేదు. వరంగల్ పురోహితులు కొందరు సద్దుల బతుకమ్మ మంగళవారం జరపాలని ప్రకటనలు విడుదల చేయడంతో మహిళలు ఎక్కువగా హాజరు కాలేదు.. చరిత్రలో తొలిసారి హన్మకొండ వరంగల్ జిల్లాల్లో వేరువేరుగా సద్దుల బతుకమ్మ పండుగ జరగడం విశేషం



# స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికు ముదిని**

వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త, 29

సెప్టెంబర్ స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూరాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, మూడు దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, విఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం మరియు ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 5 జెడ్.పి.టి.సి., 64 ఎం.పి.టి.సి. స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన



నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 6 జెడ్.పి.టి.సి., 66 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. అంకిత్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిపిఓ కల్పన, శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సహాయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వాసుమతి, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ బ్యూరో, 29 సెప్టెంబర్, ప్రభాత వార్త

సోమవారం సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ చిన్న వడ్డేపల్లి బండ్ పైన ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కార్పొరేటర్ కావేటి కవిత తో కలిసి బతుకమ్మ సంబరాల్లో నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొని మహిళలతో ఆడి పాడుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం మేయర్ చిన్నవడ్డేపల్లి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు నగర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ఇంచేలా పూలను పూజించి దేవతలుగా చూసుకొనే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. పూలను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణ లోనే ఉందన్నారు. గౌరీ మాత ఆశీస్సులు ఎల్లవేళలు ఉండాలని, ఈ పండుగను ప్రజలందరూ సుఖ ,సంతోషాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు మేయర్ క్యాంప్ కార్యాలయం లో గునుగు, తంగేడు, తీరొక్కా పువ్వులతో భక్తిశ్రద్ధలతో భారీ బతుకమ్మను పేర్చి కార్యక్రమం లో మేయర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ కావేటి కవిత, సురేష్ జోషి, మహిళలు, బల్దియా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ మాతగా శ్రీ భద్రకాళి అమ్మవారు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఎనిమిదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం 0400లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించడానికి ఆంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు. ఈ రోజు అమ్మవారు సాధకుడి బుద్దిలోకి ప్రవేశిస్తుంది. సరస్వతీ మాతగా అలంకరింపబడిన అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి సకల విద్యలు సమకూరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు అమ్మవారికి ఉదయం భద్రపీఠ సేవ సాయంకాలం అశ్వవాహన సేవ నిర్వహించారు. రేపు భద్రకాళి అమ్మవారి జాన్మోత్సవం. దుర్గ భద్రకాళిగా కోటి యోగిని గణములతో ప్రాదుర్భావం చెందిన రోజు. బతుకమ్మ కూడా దుర్గాష్టామినాడే జన్మించిందని ఆనాడే చద్దులు చేయడమనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఈ రోజు కార్యక్రమాలకు సందెపూడి రవిశంకర్ మానస దంపతులు ముప్పిడి సుధీర్ రెడ్డి అర్పిత దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.



# సద్దుల బతుకమ్మ ఆడంబరం.. ఇంటింటా సంబురం

- అంబరాన్నంటిన సద్దులబతుకమ్మ వేడుకలు
- అతివల సందడి.. పులకించిన ఊరువాడ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ ఆడంబరాలతో ఇంటింటా సంబరాలు అంబరాన్నంటాయి... ఈసందర్భంగా అతివల సందడితో ఊరువాడ అంతాకూడా పులకించింది... తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగను తొమ్మిదిరోజులపాటు కన్నులపండువగా నిర్వహించు కోగా చివరిరోజైన సోమవారం జనగామ జిల్లాలో సద్దుల బతుకమ్మ సంబురాల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు.



సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలతో వల్లెలన్నీ పూలవనాన్ని తలపించాయి. పట్టణాలు, గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలను ఒకరినొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పుడమితల్లి పులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై రోజు సద్దుల బతుకమ్మగా ఆడపడుచుల కోలాటాలు, పాటలతో ఘనంగా సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా పట్టణంలోని మహిళలు, యువతులు బతుకమ్మను పేర్చి బతుకమ్మకుంట, బాణాపూరం ఏరియా, శ్రీవిల్లాస్ కాలనీ, జ్యోతినగర్, వెంకన్నకుంట, కురుమవాడ, గిర్నిగడ్డ, గణేష్వాధి, రెడ్డివాడ, శివాలయం వీధి, సాయినగర్, జయశంకర్‌నగర్, బాలాజీనగర్ శ్రీనగర్ తదితర ప్రాంతాలలోని ప్రధాన కూడళ్ల



వద్దకు తీసుకవెళ్లి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కసి పువ్వేసి చందమామ అంటూ చుట్టు తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నాపెద్దా తేడా లేకుండా ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. పుడమితల్లిపులకించే విధంగా ప్రకృతిని పూజించే తెలంగాణ ఆడపడుచుల తొమ్మిదిరోజుల బతుకమ్మ మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మమొదలై రెండవరోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవరజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవరోజు అలిగిన బతుకమ్మ, ఏదోరోజు వేపరాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సోమవారం సద్దుల బతుకమ్మను మహిళలు, యువతులు, చిన్నారులు సంతోషంగా ఆడిపాడారు. ఒక్కేసి పువ్వేసి చందమామా అంటూ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలతో చిన్నాపెద్దా తేడాలేకుండా బతుకమ్మ ఆటలాడుతూ పోయిరా గౌరమ్మ.. పోయిరావన్నా... అంటూ బతుకమ్మలను ఊరేగింపుగా చెరువులు లేదా కుంటల వద్దకు చేరుకుని వెళ్లి బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అమ్మవారిని కొలుచుకొని నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలను ఒకరినొకరు పోయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. జిల్లాయంత్రాంగం, రెవెన్యూ అధికారులు



గ్రామపంచాయతీ సిబ్బంది సద్దుల బతుకమ్మ జరిగే ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆదేశాల మేరకు ఐపీఎస్ పండరి చేతన్ నితిన్ ఆధ్వర్యంలో జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్ఐలు భరత్, రాజేష్, చెన్నకేశవులు బందోబస్తు నిర్వహించారు.

**- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు...:**

జిల్లా వ్యాప్తంగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, రఘునాథపల్లి, బచ్చన్నపేట, దేవరుప్పులతోపాటు తదితర మండలాల్లో ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలవద్దకు ప్రజాప్రతినిధులు హాజరై ప్రజలందరికీ కూడా సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంటవద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ హాజరై ప్రజలతో కలిసి బతుకమ్మ ఆటలాడారు. అనంతరం అందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవో గోపిరాం, టీఎన్‌జీవో అధ్యక్షులు ఖాజా షరీఫ్ ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియచేశారు.




## ఆదిశక్తి స్వరూపంలో బతుకమ్మను తయారుచేసిన పెద్దికుసుమ

జనగామ కల్చరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రానికి చెందిన పెద్ది కుసుమ ప్రతీయేటా నిర్వహించే పండుగల సందర్భంగా పండుగ సందర్భాన్ని అనుసరించి ఏదోఒక వినూత్న పద్ధతుల్లో పండుగల విశిష్టతను తెలియచేయడంలో ఆమెకు ఆమే సాటి. కాగా, సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని సోమవారం ఆదిదేవుడు గౌరీమాతను భూలోకానికి ఆదిశక్తి స్వరూపంలో బతుకమ్మ రూపంలో తీసుకవచ్చినట్లుగా బతుకమ్మను తీర్చిదిద్దారు. ఈసందర్భంగా పలువురు పెద్దికుసుమను ప్రశంసించారు.

## శ్రీమహా సరస్వతీదేవిగా ఉప్పలమ్మ అమ్మవారు దర్శనం

జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని అమ్మబావి ప్రాంతంలో గల ఉప్పలమ్మ సహిత శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం దేవీ శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజున శ్రీమహా సరస్వతి దేవిగా ఉప్పలమ్మ అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తరిగొప్పులలో సద్దుల బతుకమ్మ సంబరాలు

తరిగొప్పుల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :

తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, ప్రకృతిని, పూలను పూజించే తెలంగాణ సంస్కృతైన సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మహిళలు, చిన్నారులు బతుకమ్మను, గౌరమ్మను భక్తితో కొలుస్తూ ఆడి పాడారు. వేడుకలలో ఎస్ఐ జి. శ్రీదేవి పాల్గొని మహిళలతో కలిసి సందడిగా బతుకమ్మ ఆడి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ పొలిమేరల్లో ఉన్న చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేసి, మల్లొచ్చే ఏటికి చల్లంగా చూడు బతుకమ్మ అంటూ ఇంటికి వెనుతిరిగారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## రెడ్డిస్ట్రీట్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

జనగామ టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



జనగాం పట్టణంలోని రెడ్డిస్ట్రీట్‌లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఆడపడుచులు తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక నృత్యాలతో ఆటపాటల మధ్య సద్దుల బతుకమ్మ అంబరాన్ని అంటాయి. ఈసందర్భంగా వార్డుల్లోని మహిళలు, పిల్లలు, పెద్దలు ప్రతీ ఇంటింటి నుంచి తీరొక్కపూల తో బతుకమ్మను తీసుకొని ముఖ్యమైన కూడళ్లవద్ద పెట్టి ఆడపడుచుల ఆటపాటల కోలాటాలతో, సంబరాలతో, చేతుల చప్పట్లతో సంబరాలు జరుపుకున్నారు. తొమ్మిదిరోజుల పాటురోజుకో రూపంలో ప్రకృతిని ఆరాధిస్తూ తీరొక్క పూలతో బతుకమ్మను పోటీపడి పేర్చుకొని వచ్చి కోలాటాలతో మురిపించే పండుగ బతుకమ్మ పండుగ అనంతరం గౌరమ్మను పూజలు చేసి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, పెద్దలు ఆనందంగా పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

నర్మెట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



నర్మెట మండల ప్రజలు సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తీరక్క పూలతో బతుకమ్మలు పేర్చి గౌరమ్మతో అలంకరించి ఆటపాటల కోలాటాల నడుమ సద్దుల బతుకమ్మను చెరువుకుంటలో నిమజ్జనంచేసి గంగమ్మ చెంతకు గౌరమ్మ చేర్చారు. పోయిరావమ్మ బతుకమ్మ పోయిరావమ్మ మళ్లీ వచ్చి మా ఇంట్లో పాడిపంటలతో చల్లంగా మమ్మల్ని కాపాడు అమ్మ అంటూ భక్తిశ్రద్ధలతో సాగనంపారు. అనంతరం వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



# డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

సద్దుల బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేట డివిజన్‌లో సోమవారం ఆడపడుచులు ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టేలా 9 రోజులు తీరొక్కపూలతో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. చివరి రోజైన సోమవారం డివిజన్ వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో గ్రామ శివార్లలో మైదానాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉత్సాహంగా ఆటపాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి కొత్తబట్టలతో అలంకరణ



చేసుకొని ఆటపాటల్లో మునిగి తెలారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలో అంగడి మైదానంలో పట్టణ మహిళలు ఎంతో ఉత్సాహంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరం వర్షాభావంతో అసంపూర్తిగా ఆడుతున్న మహిళలు సోమవారం డివిజన్ వ్యాప్తంగా వర్షం లేకపోవడంతో సంతోషంగా బతుకమ్మ ఆటలాడారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

**దుగ్గొండిలో....:** మండలంలోని వివిధ గ్రామాల్లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు తెలంగాణ సంప్రదాయ సాంస్కృతి ఉట్టి పడేలా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి ఒక్కేసి పువ్వేసి చందమామ, ఒక్కజాములాయే అని మహిళలు పాటపడుతూ



గ్రామ శివారులో బతుకమ్మను ఆడుకుంటారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేశారు. మహిళలు వాయినాలు ఇచ్చుకుంటూ వెళ్లి మళ్లీ రావమ్మ గౌరమ్మ అంటూ చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో పోలిసులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** బతుకమ్మ సంబరాలను నెక్కొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. తొమ్మిదవ రోజు అయిన సద్దుల బతుకమ్మలను మహిళలు తంగేడు, గునుగు, బంతి ఇలా తీరొక్క పూలతో సుందరంగా అలంకరించి గౌరీ దేవికి మొక్కలు చెల్లించుకొని నూతన వస్త్రాలు ధరించి ఆయా ఆట స్థలాల వద్ద బతుకమ్మ పాటలతో వారి ఆటలను హోరెత్తించారు. పిల్లా



పెద్దా అనే వయో బేదం లేకుండా మహిళలు బతుకమ్మ ఆటలాడారు. పోయిరా బతుకమ్మ మల్లి ఏడు రావమ్మ మమ్మల్ని చల్లగా చూడమ్మ అంటూ నీటిలో నిమజ్జనం చేశారు. ఇందుకు గాను ఆయా గ్రామ పంచాయతీలు ఏర్పాట్లు చేయగా పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేశారు.

**ఖానాపురంలో....:** సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మండల కేంద్రం, ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మలను సుందరంగా ముస్తాబు చేశారు. ఉదయం నుండి వివిధ రకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి మహిళలు పలు రకాల ప్రసాదాలు గౌరీదేవికి సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఆట స్థలాల్లో మహిళలు డీజే బతుకమ్మ పాటలకు ఆటలు ఆడారు. మహిళలు ఒకరికొకరు పసుపు, కుంకుమలతో వాయినాలు సమర్పించుకుంటూ బతుకమ్మ దేవి తమందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు.



# నోట్లు పంచితే ఓటర్లు తిరస్కరించండి

**బిహెచ్ఎస్ ఎస్, కుమారస్వామి**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

ఎన్నికల్లో నోట్లు పంచే వారిని ఓటర్లు తిరస్కరించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింత కింది కుమారస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డబ్బు మద్యం పంచకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన నాయకులను డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయా పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా ఓటర్లకు డప్పు మద్యం పంచి మభ్యపెట్టే హీనమైన సంస్కృతిని విడనాడాలని ఆయన అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే అభ్యర్థులు వారి వారి గ్రామాల్లో ని ప్రజల దయానందిన సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కరించడానికి ప్రజల తరపున ప్రభుత్వ ఉన్నతాధికారులకు చట్టసభలో ప్రజా ప్రతినిధులతో చర్చించడానికి ముందుకు సాగాలని ఆయన కోరారు. సంక్షేమ



కార్యక్రమాలను ప్రజలకు చేరడానికి వారధిగా ఉపయోగపడే విధంగా సర్పంచ్ ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి పదవులను ఉపయోగించుకోవాల్సిన అవసరం గెలుపొందిన అభ్యర్థులకు ఎంతైనా ఉంది అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కానప్పుడు ప్రజలతో వెన్నంటి ఉండి ప్రజలను కలుపుకొని సమస్యల సాధనకు అవసరమైతే ఉద్యమాలు రూపొందించాల్సిన అవసరం ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ,సామాజిక వర్గాలలోని పేద మధ్యతరగతి యువతి యువకులే కాదు ఆఖరికి ఓసీలు కూడా తమ ఆస్తులను అమ్ముకొని స్థానిక సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ పదవుల కోసం 20 నుండి 30 లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి గ్రామాలలో దాపరించడం బాధాకరమన్నారు ఈ దుస్థితికి కారణం స్థానిక నాయకత్వం అవలంబిస్తున్న విధానాలే అన్నారు. ఇకనుండి అయినా ఓటర్లను మభ్య పెట్టే ఇలాంటి హేమమైన చర్యలకు స్వస్తి చెప్పి ప్రజలకు సేవ చేస్తాను అని కంకణం తట్టుకునే ముందుకు వచ్చిన నాయకులను ఎన్నుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ల తో పాటు వివిధ పార్టీల అధినాయకులు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లోని వారికి సంబంధించిన అభ్యర్థులకు ఇలాంటి ప్రలోభ పెట్టే కార్యక్రమాలకు పాల్పడకూడదు అని సూచించాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో బి సి హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ చీకటి ప్రకాష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పరికి కోర్నెల్, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి. గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్. బొడిగ సమ్మయ్య, పొన్నాల మహిపాల్, కోల లింగయ్య.బూస కుమారస్వామి. తదితరులు పాల్గొన్నారు.




## కంఠమహేశ్వరస్వామి వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్దికి ఆహ్వానం

**నర్సంపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 4, 5, 6 తేదీలలో నిర్వహించనున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ జమదాగ్ని పండుగ కార్యక్రమానికి నర్సంపేట పట్టణ గౌడ సంఘ పెద్దలు మరియు కమిటీ బాధ్యులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, సంఘం పెద్దలు సారయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ గిరగాని కిరణ్ ,తాళ్లపల్లి చంద్రమోళి, తాళ్లపల్లి శ్రీను, గాధగోని సాంబయ్య, బొమ్మ గాని కుమారస్వామి, గిరగని చంద్రమోళి, గండు లింగయ్య, మరియు ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## కోనాపురంలో ఎస్‌బిఐ సేవా కేంద్రం ప్రారంభం

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని కోనాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుల సేవా కేంద్రం మమత కమ్యూనికేషన్‌ను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు చెన్నారావుపేట బ్యాంకు మేనేజర్ మోహన్‌కాంత్ చేతుల మీదుగా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ఇందులో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. డబ్బుల కోసం పట్టణాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అలాగే ప్రజలు డబ్బులను పొదుపు చేసేందుకు కూడా ఇదొక మంచి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు దామెరుప్పుల శేఖర్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, పట్టణ అధ్యక్షుడు గూడురు సందీప్, మండల ప్రధాన కార్యదర్శి కీసరి రాజు, సూత్రపు సరిత, అచ్చ దయాకర్, వీరమల్ల మహేందర్, పల్లకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అలంకరణలో దుర్గామాతకు పూజలు

**దుగ్గొండి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని గిర్నిబావి బీరప్ప ఆలయంలో దుర్గాదేవి సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. దుర్గాదేవి సరస్వతి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. చిన్నపిల్లలు, తల్లిదండ్రులతో ఘనంగా పూజలు నిర్వహించారు. పిల్లాపాపలు చల్లంగా ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నారు. అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

భూపాలపల్లి,సెప్టెంబర్29, ప్రభాతవార్త

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఆలవాలమైన సద్దుల బతుకమ్మ వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. గౌరమ్మా మమ్మల్ని చల్లంగా చూడమ్మా అంటూ మా జీవితాలను బంగారుమయం చేయాలని మా కుటుంబాలను చల్లగా చూడాలని కోరుతూ సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు సాంప్రదాయాల ప్రకారం పలు రకాలకు చెందిన పూలతో బతుకమ్మను ఉపవాస దీక్షలో





బతుకమ్మ పేర్చి మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన పలు ప్రాంతాల్లో నిమజ్జనంకు తరలించారు. పట్టణంలోని సుభాష్‌కాలనీ రామాలయం, సంతోషిమాత ఆలయం, హనుమాన్ టెంపుల్ సమీపంలోని పాత ఎర్ర చెరువు, జవహర్‌నగర్, సింగరేణి రెస్క్యూ కార్యాలయం, బిఆర్ అంబేద్కర్ స్టేడియం, కారల్‌మార్క్స్ కాలనీ, లక్ష్మినగర్, హనుమాన్‌నగర్, మిలినియం క్వార్టర్స్ వద్ద గల ప్రదేశం, 8 ఇంక్లయిన్ కాలనీ, రామప్ప కాలనీల వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశాలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సద్దుల బతుకమ్మను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటి పాలకవర్గం విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో ఫ్లడ్ లైట్‌లను ఏర్పాటు చేసినట్లు కమీషనర్ బుర్రి శ్రీనివాస్ తెలిపారు. ప్రధాన రహదారిపై రాకపోకటను నియంత్రించటం కోసం భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు సీఐ నరేష్‌కుమార్ ఆద్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఇదిలా ఉండగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, గణేష్ చౌరస్తా వద్ద పూల దుకాణాలతో ఆయా ప్రాంతాలు కిక్కిరిసి పోయాయి. బంతిపూలు, చామంతి, సీతమ్మపూల విక్రయాలు జోరుగా సాగాయి. కిలో 50 రూపాయల నుండి చివరి వరకు 400 వరకు అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకున్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూపాలపల్లి, సెప్టెంబర్29, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని రాంనగర్ ఫీడర్ 11కేవి లైన్ మరమ్మత్తులు మంగళవారం చేపడుతున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ విశ్వాస్‌రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. దీంతో ఫీడర్ పరిధిలోని రెడ్డికాలనీ, బస్టాండ్, గాంధీ కాలేజి రోడ్, సుబాస్‌నగర్‌కాలనీ, రాంనగర్, ఎల్‌బినగర్, లక్ష్మినగర్, బానోతువాడ, పాత జంగేడు రోడ్ ప్రాంతాల్లో ఉదయం 8.30 గంటల నుండి 12.30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా నాగవైష్ణవి

భూపాలపల్లి, సెప్టెంబర్29, ప్రభాతవార్త



ఇటీవల విడుదల అయిన గ్రూప్ వన్ ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన గడ్డం నాగవైష్ణవి 270 జనరల్ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా నియామకం అయ్యారు. భూపాలపల్లి పట్టణంకు చెందిన గడ్డం సురేష్ లావణ్యల కూతురు నాగవైష్ణవి డిల్లీలోని మెరిండాలో డిగ్రీ చదివి యుపిఎస్‌సికి ప్రిపేర్ అవుతున్న క్రమంలో గ్రూప్ వన్ ఫలితాల్లో 270 ర్యాంకు సాధించి అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా సెలక్షన్ అయ్యారు. కాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోస్టింగ్ రావటంతో నాగవైష్ణవి తల్లిదండ్రులు గడ్డం సురేష్, లావణ్యలు హర్షం వ్యక్తం చేశారు.

## మృతులకు ఘనంగా నివాళులు

భూపాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఫైవ్ ఇంక్లైన్ ఆవరణంలో ఏఐటియుసి సహాయ కార్యదర్శి మధు గాని విజేందర్, బద్ది శ్రీనివాస్ అకాల మరణం చెందిగ వారి ఆత్మ శాంతి కలగాలి వారి కుటుంబానికి ఆగాడ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాలు మోనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గని మేనేజర్ అనుగ్రహ నారాయణ, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, ఎస్ ఓ ఆర్ చంద్రశేఖర్ ఏ ఐ టి యు సి ,సహాయం బ్రాంచ్ కార్యదర్శి, ఎండి ఆసిఫ్ పాషా,రవి కుమార,ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి , పి నారాయణమూర్తి, వై ప్రకాష్, వి రాజేందర్, కే తిరుపతిరెడ్డి, బి రాయమల్లు, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్ సుధాకర్ ,పి రమేష్, జి బీమేష్, డి రఘు, సమ్మిరెడ్డి, సిహెచ్ రామ్ చందర్ ప్రవీణ్, వంశీ, రాజు, రాజేష్ ,తిరుపతి ,నవీన్, వెంకటస్వామి, రాజయ్య. తదితరులు పాల్గొన్నారు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి హజ్ యాత్రకు నలుగురి ఎంపిక

భూపాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లేందుకు సెలెక్ట్ హజాత్రికులైన ఖదీర్ అహ్మద్ గౌసియా బేగం మరియు హనీఫ్ అమీన బేగంను తెలంగాణ హజ్ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షులు సర్వర్ మోహియోద్దీన్ ఘాజీ, మొహమ్మద్ మోహియుద్దిన్ వారికి సెలెక్ట్ పత్రాలను, మార్గదర్శక బుక్కును అందించడం జరిగింది. వారి వెంట మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్, జామ మస్జిద్ అబ్బాసియ మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ హఫీజ్ మజీద్ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ సాబీర్ ఖాన్, సయ్యద్ నజీబ్, షాహిద్, నదీమ్, రహీం తదితరులు హజ్ యాత్రకు జిల్లా నుండి సెలెక్ట్ అయిన శుభ సందర్భంగా వారికి పుష్పమాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి

భూపాలపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భాగంగా మంజూరునగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఆలయ కమిటీ ఆధ్వరంలో ఘనంగా నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలు ఎనిమిదవ రోజుకి చేరుకున్నాయి.సోమవారం దుర్గామాత శ్రీ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి విశిష్ట పూజలు నిర్వహించారు.

# చిట్యాల లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### ఆకట్టుకున్న మహిళల నృత్యాలు

చిట్యాల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ;

మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్ని అంటాయి. మహిళలు బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పాటలు పాడుతూ డీజే సప్పుళ్ళకు అనుగుణంగా చేసిన నృత్యాలు ఆ కట్టుకున్నాయి. సుమారు రెండు గంటలపాటు మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. 26 గ్రామపంచాయతీలలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.



పంచాయతీ కార్యదర్శులు సద్దుల బతుకమ్మ వేడుకల కోసం చెరువుల సమీపాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి, పిండి వంటలతో వాయినాలు తీసుకున్నారు. కొన్ని గ్రామాలలో దుర్గామాత విగ్రహం వద్ద బతుకమ్మ సంబరాలను నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు. పోయిరా బతుకమ్మ... పోయిరావమ్మా అంటూ బతుకమ్మ సమీప చెరువులలో నిమజ్జనం చేశారు.

## బాధితుడు గజ్జి కుమార్ ను పరమాశించిన మాజీ జెడ్పిటిసి

చిట్యాల ప్రభాతవార్త, సెప్టెంబర్ 29



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన బాధితుడు గజ్జి కుమార్ ను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ సోమవారం పరామర్శించారు. గ్రామాలకు చెందిన కుమార్ అనారోగ్యం పాడిన పడి చికిత్స పొందుతూ ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ బాధితుడు ఇంటికి వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు తౌటమ్ నవీన్, ఇజ్జి గిరి ఆనందం, హరి భూషణ్, జన్నీ సురేష్, అతడి సహచరులు ఉన్నారు.

## సరస్వతి మాత అవతారంలో దుర్గామాత

**బయ్యారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బయ్యారం మండలకేంద్రంలోని రామాలయంలో ఎనిమిదవ రోజు సోమవారం దుర్గామాత అమ్మవారు సరస్వతిమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శరన్నవరాత్రుల్లో భాగంగా ములానక్షత్రం రోజున అమ్మవారు పుస్తకరూప సరస్వతి దేవి అవతారంలో దర్శనమివ్వడంతో భక్తులకు అభయ ప్రధానం చేస్తుంది. అమ్మవారిని దర్శించుకున్న వారికి బుద్ధి, జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని ప్రజల విశ్వాసం. సరస్వతిదేవిని పూజించడం వలన విద్యార్థిని విద్యార్థులకు అమ్మవారి అనుగ్రహంతో విజయం పొందుతారని అర్చకులు సుదర్శన చార్యులు అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాల వద్ద మహాఅన్నదానం

**గార్ల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతిమాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని శివాలయం వీధి, ఏవిఆర్ ఫంక్షన్ హాల్, వర్తక సంఘం భవన్, కొలిమికొట్టం వీధి, మర్రిగూడెం, పూమతండా, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, సీతంపేట, కిష్టాపురం, ముత్తితండా, కోట్యతండా తదితర గ్రామాల్లో అమ్మవారి మండపాల్లో మాలాధారణ స్వాముల సమక్షంలో వేదపండితులు గణపతిపూజ, అష్టోత్తర సహస్రానామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హతిరాంనాయక్ దంపతులు పాల్గొని ప్రారంభించారు. వేదపండితులు చల్లా రామశాస్త్రీ, లక్ష్మినారాయణ చార్యులు, రామా చార్యులు, అచ్యుతానందస్వామి, స్వాములు, ఉత్సవ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ

**గార్ల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు దుర్గాష్టమి, సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలు అడవిలో అరుదుగా దొరికే తంగేడు, గునుగు, గుమ్మడి, సీతమ్మజడలు, మందార, గోరింట, టేకు పూలతో బతుకమ్మలను పేర్చి పసుపుతో గౌరమ్మను తయారుచేసి అలంకరించారు. పేర్చిన బతుకమ్మలను నెత్తిమీద పెట్టుకొని డప్పుచప్పుళ్ల మధ్య సమీపంలోని పాకాల ఏటికి చేరుకున్నారు. అక్కడ బతుకమ్మలను చేర్చి ఆడబిడ్డలు, మహిళలు చుట్టూ చేరి బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. అనంతరం పసుపు కుంకుమతో చేసిన గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసి తమ వెంట తీసుకొచ్చిన నైవేద్యాన్ని ఒకరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పోయిరావమ్మ గౌరమ్మ అంటూ పాట పాడుతూ బతుకమ్మలను గంగమ్మ ఒడిలో చేర్చారు. ఎస్సై షేక్ రియాజ్‌పాషా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో పంచాయి తీ కార్యదర్శి రమేష్, సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు, ఆయా పార్టీల నాయ కులు, యువత, గ్రామ ప్రజలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బయ్యారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**బయ్యారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని గాంధీసెంటర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అడవిలో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి స్థానిక గాంధీ సెంటర్‌లో ఉంచి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు, కోలాటాలు, నృత్యాలతో సంబురాలు చేసుకున్నారు. అనంతరం గౌరమ్మను భక్తితో పూజించి బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాన్ని ఒకరికొకరు పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ వేడుకల్లో మారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులు దుర్గాదేవి అలంకరణతో కూడిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2025-27 వైన్‌షాప్‌లకు ప్రారంభమైన ధరఖాస్తులు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా 2025-27సంవత్సరానికి గాను మహబూబాబాద్ జిల్లాలో వైన్‌షాప్‌లకు ధరఖాస్తులు నుండి ప్రారంభమైనట్లు ఎక్సైజ్ శాఖ సీఐ చిరంజీవి తెలిపారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని షాప్ నెంబర్ 9కి బయ్యారంకు చెందిన కొత్త రవి ధరఖాస్తు చేసుకోగా ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రం గుంటూరుకు చెందిన ఆమంచి శ్రీదేవి జిల్లాలోని మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని షాప్ నెంబర్ 31కు ధరఖాస్తు చేసుకున్నారు. ఈ ధరఖాస్తులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్‌కు సమర్పించారు. కాగా ఇప్పటి వరకు రెండు ధరఖాస్తులు అందినట్లు తెలిపారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నం టాయి. మహబూబాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఊరేగింపుగా డప్పుచప్పుళ్ల నడుమ చెరువులు, కుంటల వద్దకు తీసుకెళ్లి అక్కడ చుట్టూ చేరి ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాములాయ్యే చందమామ అంటూ పాటలు పాడుతూ కోలాటాలు, నృత్యాలు చేశారు. అనంతరం గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. మెట్టినింటి నుండి పుట్టింటికి చేరిన ఆడబిడ్డలతో జిల్లాలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టుకు ఎంపికైన పద్మ

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో మహబూబాబాద్ పట్టణానికి చెందిన మల్లూరి పద్మ మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-2 పోస్టుకు ఎంపికైయ్యారు. వివరాల్లోకి వెళితో మున్సిపాలిటి పరిధిలోని భవాని నగర్ కు చెందిన రిటైర్డ్ సీఐ మల్లూరి వీరభద్రం-విజయలక్ష్మి దంపతుల కుమార్తె పద్మ పెళ్లి అయినప్పటికీ ఉద్యోగానికి ఆటంకం కాదని కష్టపడి చదివి ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని గ్రూప్-2 ఉద్యోగాన్ని సాదించింది. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని నిజాయితీగా బాధ్యతతో నిర్వర్తిస్తానని ఈ ఉద్యోగం కోసం చదువడానికి సహకరించిన నా భర్త విజయ్, అత్తమామలు సదానందం-శ్రీకళలకు, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నలంద విద్యాలయ కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ, కళ్లెం వీరారెడ్డి, టిఎన్‌జీవోస్ జిల్లా బాధ్యులు పమ్మి రాజు, మరసం అధ్యక్షులు మద్దెర్ల రమేష్, దుప్పటి శ్రీనివాస్, మెంతుల శ్రీనివాస్, ఉప్పలయ్య, చొప్పరి శ్రీనివాస్ తదితరులు పద్మను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## కుల నిర్మూలనకై కృషిచేయాలి

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారతదేశంలో పట్టిపీడిస్తున్న కుల నిర్మూలనకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని సిపిఐ(ఎం.ఎల్)మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్నచంద్రన్న పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీలో భాగంగా మండలంలోని కంబాలపల్లిలో తుపాకుల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మనుధర్మాన్ని ఆచరించడానికి దేశంలో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికి అంతర్గత కుట్రలు చేస్తుందని ఆరోపించారు. వృత్తుల ఆధారంగా ఉనికిలోకి వచ్చిన కులాలను మనుధర్మం శాశ్వతం చేసిందని, నేడు దాని కొనసాగింపుగా ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రభుత్వాలు కులోన్మాదాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. ప్రజల్లో విస్తృతంగా కుల నిర్మూలన చైతన్యాన్ని పెంపొందించడానికి సెప్టెంబర్ 24నుండి 30వరకు గ్రామగ్రామాన సభలు సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, పెంటయ్య, గణేష్, వెంకన్న, కొమురయ్య, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**చిన్నగూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:**



మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను డప్పుచప్పుళ్ల నడుమ సమీప చెరువులు, కుంటల వద్దకు తీసుకెళ్లి అక్కడ బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను పంచుకొని వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. పోయిరావమ్మ గౌరమ్మ.. మళ్లీ రావమ్మ గౌరమ్మ అంటూ పాడుతూ తిరుగు పయనమైయ్యారు.

## మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

నరసింహుల పేట సెప్టెంబర్ 29 ప్రభాత వార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకల సంబరాలను మహిళలు ఆటపాటలతో డీజే సాంగులతో బతుకమ్మ గాట్ల వద్ద ఆటపాటలతోఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బతుకమ్మ ఆట స్థలంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తెలుత్తకుండా ఆయా గ్రామాల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అన్ని వస్తువులను ఏర్పాటు చేశారు.

## దుర్గామాత సన్నిధిలో కొనసాగుతున్న పూజలు

నరసింహుల పేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని పడి పడి గ్రామంలో దుర్గామాత అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం దుర్గామాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు తొమ్మిదో రోజు సందర్భంగా ఎరుపు చీరే అలంకరణలో తల్లి సేవలో దర్శనమిచ్చారు ఈ సందర్భంగా గ్రామంలో దుర్గామాత సన్నిధిలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గామాత అసోసియేషన్ బాధ్యులు మంచాల శ్రీశైలం ముప్పిడి శ్రీకాంత్ ఉమేష్ సోమిరెడ్డి పాతూరి వెంకట్ రెడ్డి యాకన్న యాకసైలు మధు తదితరులు పాల్గొన్నారు.

## తీరొక్క పూల పండుగ బతుకమ్మ

నెల్లికుదురు,సెప్టెంబర్ 29,ప్రభాతావార్త



ప్రకృతిలో లభించే తీరొక్క పూలను పూజించే పండుగ బతుకమ్మ అని మాజి ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్షి ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బతుకమ్మ సంబురాల్లో మాజి ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ బిఆరెస్ మండల అధ్యక్షలు పరుపాటే వెంకటరెడ్డి,మండల యూత్ అధ్యక్షలు వరిపెల్లి వెంకటేష్ తో పాటు పలువురు నాయకులు,మహిళలతో కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొంన్నారు.

## లో వోల్టేజి సమస్యను తీర్చిన విద్యుత్ ఏ ఈ

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో ఎన్నో రోజులుగా తాము లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు గ్రామస్తులు రామన్నపేట విద్యుత్ ఏఈ ఆకునూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఏ ఈ సోమవారం గ్రామంలో కొత్తగా 25 కే.వి సింగల్ ఫేస్ విద్యుత్ ట్రాన్సార్మర్ను ఏర్పాటు చేశారు, లో వోల్టేజ్ సమస్యపై వెంటనే స్పందించి అదనపు ట్రాన్సార్మర్ను అమర్చి సమస్యను తీర్చిన ఏ ఈ శ్రీనివాస్ ని ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండ సంస్కృతి

### సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనిబతుకమ్మ ఆడారుచేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల సంస్కృతి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు మహిళలు ఆనందోత్సవాలలో జరుపుకున్నారని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు బతుకమ్మ పర్వదినం సందర్భంగా రెండేసి చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళ సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, నర్కుటి గజానంద్, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, దొంగరి శంకర్, కుషాల్, జలీల్,మనోహర్, వెలుగు మహేశ్వరి, మహేష్ యాదవ్, మధు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు,



## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ రవి

వరంగల్ బ్యూరో , సెప్టెంబర్ 29 ,ప్రభాతవార్త

నేటి యువత దైవభక్తి కలిగి ఉన్న వారందరూ సన్మార్గంలో పయనించడానికి దుర్గామాత ఆశీస్సులు ఉంటాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఎంతో నిష్టతో తొమ్మిది రాత్రుల కటినమైన నియమావళితో పూజలు నిర్వహించి దీక్ష తీసుకున్న స్వాములకు తల్లి యొక్క అనుగ్రహం లభిస్తుందన్నారు ప్రతి మనిషిలో దైవభక్తి పెరుగుతుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపైన నే ఉంటుందన్నారు సోమవారం రోజున 40 వ డివిజన్లోని ఉర్సు పద్మశాలి సేవా భవనంలో పద్మశాలి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పోరేటర్ మరుపల్ల రవి ప్రారంభించినారు ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సేవ భవన అధ్యక్షులు కనుకుంట్ల రవి దీక్షా స్వాములు కనుకుంట్ల శివ సాయి గుడిమల్ల అన్వేష్ మంద శివకుమార్ భవాని మాత స్వాములు పాల్గొన్నారు...



# తొర్రూరు వార్త

## ఘనంగా సద్దుల బతుకమ్మ

నెల్లికుదురు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహంచారు.మండలంలోని అయా గ్రామాల్లోని చెరువు కట్టల సమీపంలోని బతుకమ్మ విగ్రహాల వద్ద పంచాయతీ కార్యదర్శులు వెలుతురు కోసం ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటుచేశారు.విద్యుత్ దీపాల వెలుతుర్లు,డిజె చప్పుల పాటల మద్యలో అంగరంగ వైభోవంగా తొమ్మిదిరోజులు ఆటపాటలతో బతుమ్మ సంబురాల అనంతరం సోమవారం ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,వివిద పార్టీ నాయకులు,హహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షనీయంగా నిలిచిన అతిపెద్ద బతకమ్మ

నెల్లికుదురు,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త



మండల కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో బాగంగా మండలంలో మున్నూరుకాపు యువజన సొసైటీ ఆధ్వర్యంలో పేర్చిన అతిపెద్దదైన బతుకమ్మ 9పీట్ల బతుకమ్మ సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఆకర్షనీయంగా నిలిచింది.బతుకమ్మ పెద్దదిగా ఉండి మోయడానికి వీలులేకుండా ఉండటంతో దేవున్ని ఊరేగింపు చేసె ప్రత్యేక రథంను ట్రాక్టర్తో అనుసంధానం చేసి,యూత్ సభ్యులు డిజే పాటలు,డ్యాన్సులతో బతుకమ్మ ఆటస్థలానికి తరలించి,ఆటపాటలతో బతుకమ్మ తీరొక్కపూలతో మహిళలు కొలిచిన అనంతరం చెరువు నీటిలో నిమజ్జనం చేశారు.బతుకమ్మ పెద్దదిగా ఉండటంతో పలువుర్ని ఆకట్టుకోవడం విశేషం.



## గ్రామగ్రామాన సద్దుల బతుకమ్మ సందడి

**బతుకమ్మ పాటలతో మారుమోగిన గ్రామాలు**

*గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గూడూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మఘాట్‌ల వద్ద బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. పెద్ద సంఖ్యలో మహిళలు బతుకమ్మలతో ఘాట్‌ల వద్దకు చేరుకొని బతుకమ్మ డిజె పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ, కోలాటాలు వేస్తూ సరదాగా గడిపారు. ప్రతి గామంలో బతుకమ్మ ఘాట్‌ల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసారు. సద్దులబతుకమ్మ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం నుండే గ్రామాల్లో సందడి నెలకొంది. తీరొక్కపూలతో వివిధ రీతుల్లో తయారు చేసిన బతుకమ్మల వద్ద ఇళ్లల్లోనే గౌరిపూజలు చేసి సాయంత్రం బతుకమ్మఘాట్‌ల వద్దకు తరలివెళ్లారు. వెంపలిచెట్లను పూజించి, గౌరమ్మకు పసుపు కుంకుమలు సమర్పించి బతుకమ్మ ఆట ఆడారు. గూడూరులో పాకాలవాగు వద్ద ఉన్న బతుకమ్మఘాట్ వద్ద





గ్రామపంచాయతి, హిందూఉత్సవసమితి సంయుక్త ఆధ్వర్యంలో పెద్దెత్తున ఏర్పాట్లు చేసారు. పగటి వేళను తలపించే విధంగా లైటింగ్ ఏర్పాటు చేసారు. సద్దుల బతుకమ్మ వేడుకలను డిప్యూటీ తహసిల్దార్ కోమల, ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణలు బతుకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రారంభించారు. వారి వెంట హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, పంచాయతి కార్యదర్శి అశోక్, పురోహితుడు నరేష్‌శాస్త్రి ఉన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకల్లో వెలుగులు విరజిమ్మిన బాణాసంచా ప్రత్యేకతను సంతరించుకుంది. చిన్నా పెద్ద తేడా లేకుండా ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు నిర్వహించారు. వాగుల్లో, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు. సిఐ సూర్యప్రకాష్, ఎస్‌ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.




## గంగమ్మ ఒడిలోకి సద్దుల బతుకమ్మ

*గంగారం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



గంగారం మండలం లోని గ్రామ గ్రామన సద్దుల బతుకమ్మ ఉత్సవాలు అంబరాన్ని అంటుకున్నాయి అన్ని ప్రాంతాలు బతుకమ్మ పాటలతో హోరెత్తిపోయాయి మహిళలు ఆనందోత్సవల మధ్య సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాల్లో మునిగితెలరు ఆటపాటలతో కోలాటల నృత్యాలతో ఊర్లన్నీ సందడి చేశారు ప్రతి ఇంటా ఆడపడుచులు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి గౌరమ్మ పూజలు చేసి సాయంత్రం వేళ గ్రామాల్లో లైటింగ్ తో ఏర్పాటు చేసిన చెరువుల దగ్గర్లో చేరుకొని తెలంగాణ సంప్రదాయ పండుగలలో జరుపుకునే సద్దుల బతుకమ్మ దగ్గర డి జె సౌండ్స్ తో పలు రకాల బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడపడుచులు నృత్యాలు చేశారు అనంతరం సద్దుల బతుకమ్మను గంగమ్మ ఒడిలోకి సాగనాంపరు అనంతరం వారి వెంట తెచ్చిన ప్రసాదం ను ప్రతి ఒక్కరికీ పంచిపెడుతూ సద్దుల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు దీనితో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది

## సరస్వతీదేవిగా పూజలందుకున్న దుర్గామాత

*గూడూరు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సరస్వతీ దేవిగా అమ్మవారు భక్తుల పూజలందుకుంది. గూడ ూరులోని సనాతన శివాలయంలో సహజసిద్ధంగా ఏకశిలపై కొలు వుదీరిన అమ్మవారిని అలంక ిరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరుతో పాటు మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాల్లో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల మండపాల్లో కూడా అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. పిల్లలతో కలిసి భక్తులు ఆయా ప్రాంతాల్లో పెద్దెత్తున పాల్గొని అమ్మవారి ముందు మోకరిల్లారు. అర్చకులు వేదమంత్రాలతో అమ్మవారికి పూజలు, అర్చనలు నిర్వహించారు.

## దివిటీల వెలుగుతో సద్దుల బతుకమ్మ వేడుకల్లో కరెంటు విఘాతం



*పరకాల సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త )*

సద్దుల బతుకమ్మ సంబరాల్లో కరెంటు పోవడం విఘాతంగా మారింది. ఒకవైపు వేడుకల కోసం అశేష మహిళ లోకం తరలివచ్చింది. బతుకమ్మలను పేర్చి ఆకర్షణీయంగా తీర్చిదిద్ది వేడుక మైదానానికి చేరుకున్నారు. బతుకమ్మ పాటలతో ఆడుతున్న క్రమంలో కరెంటు పోవడంతో ప్రతిపక్ష పార్టీలు సాకుగా తీసుకొని దివిటీలు ( సెల్ టార్చ్ లైట్ ) వెలుగు అందించారు.

## కుల రహిత సమాజం కై పోరాడుదాం

*గంగారం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త*



జ్యోతిరావు పూలే సత్యశోధక్,153 వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా గంగారం మండలం కామారం గ్రామంలో ధార రామస్వామి అధ్యక్షతన జరిగిన,సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న ,ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్త సంపదను సృష్టించే శ్రామిక వర్గాలను కులాల వారీగా విభజించిన కుల వ్యవస్థను దానిని కాపాడుతున్న మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష ్యంతో మహాత్మ జ్యోతిరావు పూలే.1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ ను స్థాపించారు. ఈ సంస్థ ఏర్పాటు కుల నిర్మూలన పోరాటంలో ఒక విప్లవత్మకమైన ముందడుగు సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావం మన దేశంలోనే ఎన్నెన్నో సంస్థలకు పార్టీలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా ఏర్పడి కొనసాగుతున్న కుల వ్యవస్థ దానికి అనుబందంగా నిలుస్తున్న చందాన మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పుల్లన్న పిలుపునిచ్చారు.

## టేకులగూడెం గ్రామంలో ఘనంగా బతుకమ్మ సద్దుల పండుగ

*సెప్టెంబర్ 29 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*



టేకులగూడెం,గ్రామంలోని బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు గ్రామ సమీపంలో ఉన్న ఉర చెరువు వద్ద మహిళలు కోలాటాలు నృత్యాలతో పాటలతో ప్రదర్శన చేశారు.బ తుకమ్మ పండుగ వెయ్యేళ్ల నాటి చరిత్ర కలిగిన తెలంగాణ సాంస్క ృతిక ప్రతీక, ఇది భూమికి, ప్రకృతికి, స్త్రీత్వానికి కృతజ్ఞతలు తెలిపే పండుగ.ఈ పండుగకు సంబంధించి అనేక పురాణ గాథలు ప్రచారంలో ఉన్నాయి,వీటిలో ముఖ్యమైనవి గౌరీ దేవిని పూజించడం,సంతాన భాగ్యం కోసం,మంచి పంట కోసం పార్వతి దేవిని వేడుకోవడం వంటివి.!!బతుకమ్మ అంటే "సజీవంగా ఉండే తల్లి" అని అర్థం,ఇది తెలంగాణ స్త్రీల అస్తిత్వానికి చిహ్నం.!!చివరి రోజు సాయంత్రం, ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, అభరణాలు ధరించి బతుకమ్మను వాకిలిలో పెడతారు.చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్దవలయాకారంలో చేరుతారు. ఐక్యత,



సోదరభావం, ప్రేమను కలపి రంగరిస్తూ మానవ హారం ఏర్పరిచి పాటలు పాడుతారు. ఒకరు ముందుగా పాట మొదలుపెడితే మిగిలినవారు వారితో గొంతు కలుపుతూ పాడుతారు.ఈ!!జానపద గీతాలు!!చుట్టు పక్కలా ప్రతిధ్వనిస్తూ ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి.చీకటి పడుతుంది అనగా, స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పె!!ద్దచెరువు!!గానీ, తటాకంవైపు గానీ!!ఊరే గింపుగా!!బయలుదేరుతారు. ఈ ఊరేగింపు అందంగా అలంకిరిం చుకు!!న్నస్త్రీలు, బతుకమ్మలతో అత్యంత సుందరంగా, వైభావయానంగా ఉంటుంది. ఈ ఊరేగింపు కొనసాగినంత సేపూ, జానపద గీతాలతో వీధులు మారుమోగుతాయి.!!జలాశయం!!చేరుకున్న తరువాత, మెల్లగా బతుకమ్మలను పాటలు పాడుతూ, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు. ఆ తరువాత "మలీద" (చక్కెర, రొట్టెతో చేసినది) అనే పిండి వంటకాన్ని బంధు మిత్రులకు పంచిపెడతారు. ఆ తరువాత ఖాళీ తాంబలంతో పాడుతూ, బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరుతార. ఈ తొమ్మిది రోజులూ, ఈ పాటలన్నీ అర్ధరాత్రి వరకూ వీధులలో మారు మ్రోగుతూనే ఉంటాయి

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

*కేసముద్రం 29 సెప్టెంబర్ ప్రభాతవార్త.*

మండలంలోని పలు గ్రామాల్లో బతుకమ్మ సంబ రాలను ఘనంగా నిర్వహిాంచారు. ఆడ పడుచులు డప్పు చప్పులతో నృత్యాలు చేసుకుం టూ ఒకరి నొకరు ఆపా ్యయతంగా పలక రించు కుంటూబతుకమ్మ పం డుగను ఘనంగా జరు పుకు న్నారు



## జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు

**-స్థానిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరుగనున్న ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పిలతో మాట్లాడారు. మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాలో 193ఎంపిటిసి, 18జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం 22ఆర్‌వోలు, 22అసిస్టెంట్ ఆర్వోలను నియమించి ఇప్పటికే శిక్షణ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలకు 1066పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అక్టోబర్ 23, 27తేదీల్లో రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

జిల్లావ్యాప్తంగా 482గ్రామపంచాయతీలకు సర్పంచ్ ఎన్నికలు మూడు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం 182మంది ఆర్‌వోలు, 578 అసిస్టెంట్ ఆర్‌వోలను నియమించి 4110పోలింగ్ కేంద్రాల ద్వారా ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎన్నికల నియమావళిని అనుసరించి జిల్లాస్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సంబందిత అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు నోడల్ అధికారుల నియామకం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో జరుగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల సమన్వయం, సజావుగా ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ సోమవారం ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ !! కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత అధికారులు నోడల్ అధికారులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## గణేష్ నగర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :



హన్మకొండలోని కాకతీయ యూనివర్శిటీ దగ్గరలోని గణేష్‌నగర్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేడుకల్లో గణేష్‌నగర్ కాలనీకి చెందిన మహిళలు, చిన్నారులు బతుకమ్మను, గౌరమ్మను భక్తితో కొలుస్తూ ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.

# పోయిరావమ్మ గౌరమ్మ.. మళ్లీ రావమ్మ గౌరమ్మ

**-ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు**

**-పూలవనంగా మానుకోట**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మహిళలు ఘనంగా నిర్వహించుకున్నారు. అడవిలో అరుదుగా దొరికే తంగేడు, గునుగు, తామర, సీతజడలు, టేకు, మందార తదితర తీరొక్క పూలతో మహిళలు ప్రత్యేక అలంకరణతో బతుకమ్మలను పేర్చారు. బతుకమ్మలపై పసుపు కుంకుమతో గుమ్మడిపువ్వులో గౌరమ్మను అలంకరించారు. పేర్చిన బతుకమ్మలను డప్పుచప్పుళ్ల మద్య ఊరేగింపుగా సమీపంలోని ఆలయాలతో పాటు పట్టణంలోని ఎన్‌టిఆర్ స్టేడియం వరకు వెళ్లి అక్కడ బతుకమ్మలను ఉంచి చుట్టూ చేరి ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక జాములాయె చందమామా, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతూ కోలాటాలు వేశారు. మెట్టినింటి నుండి పుట్టింటికి చేరిన మహిళలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని కష్టసుఖాలను పంచుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనంతరం పసుపుకుంకుమతో చేసిన గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పోయిరావమ్మ గౌరమ్మ.. మళ్లీ రావమ్మ గౌరమ్మ అంటూ పాడుతూ బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి చేర్చారు. తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలను పంచుకొని ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చు కున్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మానుకోట పూలవనాన్ని తలపించింది.



# సద్దుల బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాజు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ లోని న్యూ శాయంపేట కోటమ్మ చెరువు వద్ద సోమవారం రోజున సద్దుల బతుకమ్మ అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకున్న 31 డివిజన్ ప్రజలు ఈ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజుఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాల్లో ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ బతుకమ్మ



డీజే ఆటపాటలతో సందడి చేసిన మహిళలు ప్రజలు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రజలు డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ బతుకమ్మ అంటే ఆడపడుచులందరూ ఒక దగ్గర చేరి ఆటపాటలతో సందడి చేసే సంప్రదాయ పండుగగా బతుకమ్మను కొలుస్తారు ఈ సంబరాలలో పాల్గొనడం సంతోషంగా ఉంది అని కార్పొరేటర్ అన్నారు మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది ఎలక్ట్రానిక్ సిబ్బంది పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# పీఎం ధన్-ధాన్య కృషియోజన పథకానికి ఎంపికైన జనగామ

**- నీటిపారుదల మౌళిక సదుపాయాల మెరుగు**

**- స్వల్ప-దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు ప్రాధాన్యత**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజనపథకం వ్యవసాయ రంగంలో ఒక చారిత్రాత్మక మార్పు తెచ్చే పథకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, మెరుగైన నీటిపారుదల, రుణాల సులభతరం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పియం-ధాన్య కృషి యోజన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ పథకంకింద దేశవ్యాప్తంగా 100జిల్లాలను గుర్తించగా ఇందులో తెలంగాణ నుంచి ఎంపిక అయిన 4జిల్లాల్లో జనగామ జిల్లా కూడా ఉందన్నారు.ఎంపిక అయిన నాలుగు జిల్లాలకు రూ.960కోట్ల వార్షిక వ్యయంతో ఆరేళ్లపాటు ఈపథకం అమలు అవుతుందని, తద్వారా వ్యవసాయ ఉత్పాదకత, పంటల మార్పిడి, నీటిపారుదల, నిల్వ, ఉత్పత్తుల విలువ పెంచేవిధంగా ప్రాసెసింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడంవల్ల వ్యవసాయరంగంలో ఒక చారిత్రాత్మక మార్పు వస్తుందన్నారు.

**- పథకం ప్రధాన లక్ష్యాలు..:**

వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం,సుస్థిర వ్యవసాయ పద్ధతులను విస్తరించడంతోపాటుపంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం నిల్వ సదుపాయాలను బలోపేతం చేయడం, అలాగేమైక్రో ఇరిగేషన్ వంటి నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించడంతోపాటుతక్కువ వడ్డీతో దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను సులభతరం చేయడం పథకం ప్రధాన లక్ష్యం అన్నారు.

**- ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన అమలు విధానం..:**



జిల్లాల్లో ఉత్పాదకత, మౌళిక సదుపాయాలు, రైతులఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ ప్రకటించిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఈపథకం కింద 11మంత్రిత్వ శాఖలు, విభాగాలకింద అమలులో ఉన్న 36పథకాలను ఏకీకృతంగా సమన్వయం చేస్తారన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వ్యవసాయ మోలిక సదుపాయాల నిధి, మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్, మిషన్ ఆన్ ధన్-ధ్యాన్ అయిల్సీడ్స్, ఆయిల్ పామ్, హార్టికల్చర్ మిషన్, కృషి యోజన ఉన్నాయన్నారు.జిల్లా స్థాయి కమిటీలు, రాష్ట్ర స్థాయి స్టీరింగ్ గ్రూపులు, జాతీయ స్థాయి పర్యవేక్షణ సంస్థలతో ఈ పథకం మూడు అంచెల ద్వారా అమలు అవుతుందని, జిల్లా స్థాయిలో, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ధన్-ధాన్య కృషి సమితి ఏర్పాటవుతుందని తెలిపారు.ఈకమిటీ జిల్లాస్థాయి వ్యవసాయ, అనుబంధరంగాల ప్రణాళికను సిద్ధం చేసి అమలును పర్యవేక్షిస్తుందన్నారు. జిల్లాస్థాయిలో బేస్‌లైన్ సర్వే నిర్వహించి ఉత్పాదకతలోపాలు, నీటి వనరులు, మార్కెట్ మౌళిక సదు పాయాలు, కోల్ట్ స్టోరేజ్, రుణాల పరిస్థితి మొదలైనఅంశాలను విశ్లేషణచేసి వాటి ఆధారంగా 5సంవత్సరాల ఫలితాల ఆధారిత కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తారన్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణను బలోపేతం చేయడానికి, ప్రతి జిల్లాకు కేంద్ర నోడల్ అధికారులను నియమిస్తారని తెలిపారు. వారు క్రమం తప్పకుండా క్షేత్ర సందర్శనలు నిర్వహించడం , పురోగతిని పర్యవేక్షించడం, స్థానిక బృందాలతో సమన్వయం చేసుకోవడం జరుగుతుందని,ఈ పథకం పంటల వ్యవసాయం మాత్రమే కాకుండా పండ్లు,మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, పశుసంవర్ధకం, వ్యవసాయ అటవీ రంగాలపై దృష్టి పెడుతుందన్నారు.స్కేల్, టెక్నాలజీ, సంస్థాగత బలాన్ని పెంచడం ద్వారా ఈ పథకం గ్రామీణ పరివర్తనలో విశేషమైన మార్పు రానుందని, అన్ని కన్వర్జింగ్ పథకాల సమన్వయ అమలుకు మార్గనిర్దేశం చేస్తూ ప్రతి ధన్-ధాన్య జిల్లా పురోగతిని కేంద్ర పర్యవేక్షణ డాష్‌బోర్డ్‌లో 117 కీలక పనితీరు సూచికలు (కేపీఐ లు) ఉపయోగించి ట్రాక్ చేస్తారని, పనితీరును అంచనా వేయడానికి, అంతరాలను హైలైట్ చేయడానికి జవాబుదారీతనాన్ని ప్రోత్సహించ డానికి నెలవారీగా సమీక్షిస్తారన్నారు .ప్రధాన మంత్రి ధన్-ధాన్య కృషి యోజన వ్యవసాయంలో అత్యంత నిరంతర నిర్మాణాత్మక సవాళ్లను పరిష్కరిస్తూ ఉత్పాదకతను పెంచడానికి, స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించ డానికి, జీవనోపాధిని మెరుగుపరచడానికి రూపొందించిన సమగ్ర వ్యవసాయ కార్యక్రమం అని కలెక్టర్ వివరించారు.

## మరణించిన సభ్యుల నామనీలకు ఇన్సూరెన్స్ డబ్బులు పంపిణీ

*సెప్టెంబర్ 29 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

కాజీపేట్,మండలం,టేకులగూడెం,గ్రామంలోని ఆదర్శ పురుషుల పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం.29.9.2025 రోజున ఆదర్శ పురుషుల పొదుపు సంఘం,టేకులగూడెంసంఘ సభ్యుడు,తడుగుల.రవి తండ్రి సారయ్య, ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో మరణించగా,ప్రమాధ భిమా ఇన్సూరెన్స్ 200000,సామూహికనిధి,ఇన్సూరెన్స్ 35000,అభయనిది వివత్సయ నిధి 10000. మొత్తం 2,45000.తన కుటుంబానికి అందించారు.సంఘసభ్యుడు,కందిక.మనోహార్ తండ్రి వెంకటయ్య. అనారోగ్యంతో మరణించగా సామూహిక నిధి ఇన్సూరెన్స్ 35000,అభయనిధి 10000.మొత్తం 45000.తన కుటుంబానికి అందించారు.వీరికి మడికొండ సమితి అధ్యక్షులు ఊకంటి.రవీందర్



రెడ్డి,టేకులగూడెం సంఘ అధ్యక్షులు,మాచర్ల.వెం కటసా ్వమి,మాజీ,అధ్యక్షులు,సందెల.రంజిత్,సంఘ గణకులు,సందెల.దయాకర్, పాలకవం ్గం,ఇమ్మ డి.రమేష్,మా తంగి.కరుణ ాకర్,రామణ ాకర్,సదిరపు.భిక్షపతి,పసునూరి.రమేష్, అలుగోసు. వెణుచారి,మాచం ్ల.కుమారస్వామి,ఆద్వర్యంలో మరణించిన సభ్యుల నామినిలకు డబ్బులు అందించారు.సంఘ సభ్యులు,అబ్దుల్ ఫని,జాక బ్,మాతంగి.వ ెల్లేష్,దయాకర్,శ్రీనివాస్ పాల్గొన్నారు

## సహకార సంఘానికి పూర్వ వైభవాన్ని తెస్తాం అప్పం రామేశ్వరం

*రామన్నపేట, సెప్టెంబర్ 29 29 ప్రభాతవార్త :*

గతంలో పాలకవర్గాన్ని రద్దు చేయడం ద్వారా ఏడు సంవత్సరాలు సిరిపురం చేనేత సహకార సంఘం పూర్తిగా వెనుకబడిపోయిందని, దానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సిరిపురం చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ అప్పం రామేశ్వరం అన్నారు. సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలోని సిరిపురం చేనేత సహకార సంఘం 73వ వార్షిక, 79 వ సాధారణ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలు బాగా నడవాలి అంటే చేనేత వృత్తిదారులకు పని కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. పారిశ్రామికులు ఆర్డర్ ఫామ్ ద్వారా పొందిన నూలు 45 రోజులలో వస్త్రంగా తయారు చేసి సంఘానికి అప్పజెప్పాలని ఆయన సూచించారు. తద్వారా వృత్తిదారులకు, చేనేత కార్మికులకు సకాలంలో డబ్బులు అందుతాయని, చేనేత సహకార సంఘం కూడా ఆర్థికంగా బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం టెస్కో ద్వారా సంఘాలలో ఉన్న వస్త్రాలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి డబ్బులు అందజేయాలని కోరారు. మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా నూతన డిజైన్లను రూపొందించి పారిశ్రామికులకు అందజేయాలని, విస్తృతమైన మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. చేనేత వృత్తిదారుల వ్యక్తిగత,



సహకార సంఘాల రుణాలన్నిటిని మాఫీ చేయడానికి వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేతకు జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేతకు మాత్రమే జియో ట్యాగ్ వేయడం సరికాదని, దానిని కూడా రద్దు చేయాలని ఈ సందర్భంగా మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మహాసభలో చేనేత సీనియర్ నాయకులు పున్న రామలింగం, రాపోలు నరసింహ, రాపోలు వీరమోహన్, బడుగు రమేష్, పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్, రాపోలు స్వామి, డైరెక్టర్లు రాపోలు లక్ష ్మమ్మ, జెల్ల లక్ష్మీ ్మనారాయణ, ఏలే నరసింహ, గుండు బాలరాజు, రాపోలు పాపయ్య, రాపోలు రమేష్, సంగిశెట్టి వెంకటమ్మ, నాయకుల అప్పం పెంటయ్య, జెల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా ప్రోత్సాహక నగదు పంపిణీ

*భువనగిరి, సెప్టెంబర్*

దసరా కానుకగా ప్రోత్సాహక నగదు పంపిణీభువనగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్తదసరా పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి గారు సోమవారం పౌరసరఫరాల సంస్థ గోదాములో పనిచేస్తున్న సిబ్బందికి బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 91 మంది హమాలీలకు ఒక్కొక్కరికి రూ.7,500/ చొప్పున దసరా బోనస్ ఇవ్వడంతో పాటు రూ.900/ విలువ గల స్వీట్ బాక్స్‌లు కూడా అందజేశారు. అదేవిధంగా ప్రతి హమాలీకి 2 జతల బట్టలు, 5 మంది స్వీపర్లకు 2 జతల చీరలు దసరా కానుకగా అందజేయబడ్డాయి.కార్యక్రమంలో జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ, ఆఫీసు సిబ్బంది కె. గణేష్, హమాలీలు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పండుగల సందర్భంగా కార్మికుల కు, సిబ్బందికి ప్రోత్సాహకరమైన బహుమతులు ఇవ్వడం ద్వారా వారిలో సంతోషం కలుగుతుందని, ఇది పనితీరును మెరుగుపరచడంలో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి గారు సోమవారం పౌరసరఫరాల సంస్థ గోదాములో పనిచేస్తున్న సిబ్బందికి బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 91 మంది హమాలీలకు ఒక్కొక్కరికి రూ.7,500/ చొప్పున దసరా బోనస్ ఇవ్వడంతో పాటు రూ.900/ విలువ గల స్వీట్ బాక్స్‌లు కూడా అందజేశారు. అదేవిధంగా ప్రతి హమాలీకి 2 జతల బట్టలు, 5 మంది స్వీపర్లకు 2 జతల చీరలు దసరా కానుకగా అందజేయ బడ్డాయి.కార్యక్రమంలో జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ, ఆఫీసు సిబ్బంది కె. గణేష్, హమాలీలు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పండుగల సందర్భంగా కార్మికుల కు, సిబ్బందికి ప్రోత్సాహకరమైన బహుమతులు ఇవ్వడం ద్వారా వారిలో సంతోషం కలుగుతుందని, ఇది పనితీరును మెరుగుపరచడంలో దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

## వీధిలైట్లు పంపిణీ చేసిన: మాజీ ఎంపిటిసి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి

*బొమ్మలరామారం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో 20 వీధి లైట్లను స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యదర్శి హనుమాన్ కు స్వామి వివేకానంద ఫౌండేషన్ మాజీ ఎంపీటీసీ యాదాద్రి భువనగిరి జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు


## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

*బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ 9 వ వార్షికోత్సవం( హారిక స్కూల్ లైన్) శరన్నవరాత్రులు ఉత్సవాల్లో కొలువుదీరిన అమ్మవారికి మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సహకార సమితి డైరెక్టర్ సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు,మంగ లింగేష్, రోడ్ల శ్రీనివాస్,పొట్ట అంజి,నెల్లుట్ల శ్రీశైలం,పట్టణ ప్రముఖులు, పంజాల లాలయ్య,సోమ ముత్యాలు, నెల్లుట్ల సుధాకర్, బసవరాజు, అంజిరెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి మోయిన్,ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానందం గౌడ్,ఓవల్దాస్ మహేష్, మహేష్, గౌతమ్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో దొంగనోట్ల కలకలం

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*



భువనగిరిలో దొంగ నోట్లు కలకలం సృష్టించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం. పట్టణానికి చెందిన పల్లెర్ల నాగేంద్రబాబు కిలానగర్లో మొబైల్ షాప్ నడుపుతుండగా సోమవారం గుర్తు తెలియని వ్యక్తి షాపు దగ్గరికి వచ్చి తన దగ్గర 11 వేల నగదు ఉందని తన బంధువులకు ఫోన్ పే చేయమని బ్రతిమాలడంతో తన ఫోన్ పే ద్వారా బాధితుడు చెప్పిన నెంబర్ కు పంపించాడు. అనంతరం నగదు రూపంలో 11 వేలు తీసుకున్నట్లు తెలిపారు. అనుమానం వచ్చిన అతను పరీక్షి ంచగా నకిలీ నోట్లుగా అనుమానం రావడంతో పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు.

## ఘనంగా సద్దుల బతుకు.బతుకమ్మ

*హసన్ పర్తి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త.*



గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి లో సద్దుల బతుకమ్మను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరై మహిళలను ఉత్తేజపరిచారు. ఆయన మహిళతో కలిసి బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. డివిజన్లో ఉన్న పెద్ద చెరువు, చిన్నంగ చెరువు బతుకమ్మ వేడుకలకు వేదికలైనాయి. రెండు రోజుల ముందే డివిజన్ లో పండుగ కోలాహలం సంతరించుకుంది. వివిధ ప్రాంతాలలో ఉన్న ఆడబిడ్డలు కొత్తకోడళ్ళు చిన్నారి బలగంతో డివిజన్ అంత మహిళలతో శోభను సంతరించుకుంది. గ్రామంలోని యువకులు సైతం తమ సోదరులు నిర్వహించను ఆడపడుచుల పండుగను గౌరవంగా భావించి వారికి తోడ్పాటు అందించడం అభినందనీయం. ఎమ్మెల్యే వెంట వింజమూరు వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, అరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ నరసింహారావు, గొరె రమేష్, ముసుకు సదానందం, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సద్దుల సంబురంపల్లెపల్లెనా పూల పులకింది

*(పరకాల ప్రభాత వార్త )*

పుడమి తల్లి పూల జల్లులలో పులకించింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి ఆడి పాడగా.. పల్లె,పట్నం హరివిల్లులా మారిం ది. సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ సంబురాలు పరకాల డివిజన్ వ్యాప్తంగా వైభవోపేతంగా జరిగాయి. ఒక్కక్క పువ్వేసి చందమామా … రెండెసి పులేసి చందమామా రెండు జాములై చందమామా..అంటు ఎంతో ఉత్సాహంగా మహిళలు,యువతులు,చిన్నారులు ఆడి పాడారు. ఉద యం నుంచి రంగు రంగుల పూలతో ఎంతో అందంగా బతుకమ్మను తయారు చేసి సాయంత్రం వేళ అన్ని బతుకమ్మలను ఒక్క చోటుకు తీసుకెళ్లి వేడుకలు జరుపుకున్నారు.ఎంగిలిపూలతో ప్రారంభమైన బతుకమ్మ పండుగ సోమవారం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగిసింది. చిన్నాపెద్దా అనే తేడాలేకుండా డివిజన్ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. చెరువు గట్ల వద్ద ప్రభుత్వం లైటింగ్స్ ఏర్పాటు చేసింది. బతుకమ్మలు నిమజ్జనం చేసే చెరువులకు ప్రత్యేకంగా బతుకమ్మ మెట్లను రంగులతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పేర్చిన బతుకమ్మలను గ్రామ, పట్టణ చావిడిలు చెరువు గట్ల వద్ద సాయంత్రం ఉంచి మహిళలు బతుకమ్మ ఆడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అంటూ తీరొక్క పాటలు పాడారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు

*పరకాల సెప్టెంబర్ 29 (ప్రభాత వార్త)*

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది 100 సంవత్సరాల విజయదశమి ఉత్సవమును అక్టోబర్ 1 బుధవారం సాయంత్రం 5.00 గంటలకు స్థానిక మయూరి గార్డెన్ లో జరుపపనున్నట్లు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పరకాల ఖండ సంఘచాలక్,కార్యవాహలు సాదు సర్వేశం,కొడకండ్ల శ్రీకాంత్ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి పరకాల పురప్రజలు,హిందూ బంధువులు, ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## దుర్గామాతకు కుంభం కీర్తి రెడ్డి ప్రత్యేక పూజలు

*బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఏర్పాటు దుర్గామాత మండపం వద్ద సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుమార్తె కుంభం కీర్తి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సహకార సమితి డైరెక్టర్ సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు,మంగ లింగేష్, రోడ్ల శ్రీనివాస్,పొట్ట అంజి,నెల్లుట్ల శ్రీశైలం,పట్టణ ప్రముఖులు, పంజాల లాలయ్య,సోమ ముత్యాలు, నెల్లుట్ల సుధాకర్, బసవరాజు, అంజిరెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి మోయిన్,ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానందం గౌడ్,ఓవల్దాస్ మహేష్, మహేష్, గౌతమ్ శరత్ తదితరులు పాల్గొన్నారు